నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 6 సెప్టెంబర్ 2025 పేజీలు 13


## తెలంగాణకు

# నూతన విద్యా విధానం కావాలి

**మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**

**పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కే కేశవరావు,వేమ్ నరేందర్ రెడ్డి,పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శిల్పకళా వేదికలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టుకుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టుకున్నట్లు తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యాశాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు%ౌ% కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దాన్ని తాను పర్యవేక్షిస్తున్న ట్లు చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా%ౌ% ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు.ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసీ

మిగతా 2లో

## సఫిల్ గూడ చెరువు నిమజ్జన ఘాట్‌ను

## పరిశీలించిన మైనంపల్లి హన్మంతరావు

**వినాయక విగ్రహాల నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక విగ్రహాల నిమజ్జనో త్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మం తరావు సూచించారు. శుక్రవారం ఆయన, అధికారులు, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తో కలిసి మల్కాజి గిరి సఫిల్ గూడ చెరు వును సందర్శించారు. ఇక్కడ ఉన్న విగ్ర హాల నిమజ్జన ఘాట్ ను పరిశీలి ంచారు. విగ్రహాలు నిమజ్జనా నికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకు ండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్య ంగా లైటింగ్, క్రేన్, గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా భక్త జన సందోహాన్ని కంట్రోల్ చేసేం దుకు బారికేడింగ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ వసతి, మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించాలని మైనం పల్లి హన్మంత రావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, ఏఎంహెచ్ ఓ మంజుల, కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, యూసిబ్ భాయ్, సంతోష్ రాందాస్ ముదిరాజ్, వెంకటేశ్వర రావు గ్యార ప్రవీణ్, రఘుయాదవ్, సందీప్ గౌడ్, కన్నా, బాలరా జుయాదవ్, ఆగమయ్య, ప్రభ, అర్వరాజు తదితరులు పాల్గొ న్నారు

## హైదరాబాద్ పోలీసు విభాగంలో నూతనంగా

# మహిళా అశ్వీక దళం

**డాగ్‌స్క్వాడ్ విస్తరణ ఈవెంట్‌ను ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీసు విభాగంలో నూతనంగా మహిళా అశ్విక దళం,డాగ్ స్క్వాడ్ విస్తరణకు నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ శుక్రవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో శ్రీకారంచుట్టారు. హైదరాబాద్ నగర పోలీసుల్లో ఈ రోజు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా తీసుకుంది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మహిళా హార్స్ రైడర్స్‌ను లాంఛనంగా ప్రవేశపెట్టారు. పది మంది సాయుధ రిజర్వ్ (ఏ.ఆర్.) మహిళా కానిస్టేబుళ్లు రెండు నెలలపాటు గోషామహల్ మౌంటెడ్ యూనిట్‌లో ప్రత్యేకంగా శిక్షణ పొంది,నేడు గుర్రపు పోలీసు దళంలో భాగస్వామ్యంఅయ్యారు. దేశంలోనే ఇదొక కీలకమైన నిర్ణయంఅని ఆయన చెప్పారు. ఈ మహిళా కానిస్టేబుళ్లు బందోబస్తు,వి.ఐ.పి.ల భద్రత,పెట్రోలింగ్ వంటి విధులకు

మిగతా 2లో

## గణనాధుని కృపతో

## రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పార్వతి పుత్రుడు విఘ్నాధిపతి గణేష్ మహారాజ్ కృపతో రాష్ట్ర ప్రజలు అందరూ అష్టైశ్వర్యా లు, ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సంతో షంగా ఉండాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. గురువారం రాత్రి ఆయన వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తో కలిసి డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగ ర్,ళవి నోభానగర్ లలో నెలకొల్పిన వినాయక మండపాలను దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన వారిరువురుని ఉత్సవ కమిటీ నిర్వాహకులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా బీజేపీ నాయకులు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం
6 సెప్టెంబర్ 2025

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన కొండాపూర్ డివిజన్ ఏ బ్లాక్ కాలనీ వాసులు



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ %ూా% బ్లాక్ కాలనీ వాసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలో శ్రీరామ్ నగర్ %ూా% బ్లాక్ కాలనీలో పర్యటిస్తానని,త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కే. శివ కుమార్,అసోసియేషన్ సభ్యులు టీవీ రమణ, ప్రసాద్ రావు, డాక్టర్. మల్లేష్, శ్రీనివాస్, పుల్లయ్య, ఈశ్వరయ్య,రంగనాయకులు,రఫీ,రత్నరాజు, రంగారెడ్డి, ధనుజయ్, శ్రీరాంనగర్ యూత్ సభ్యులు కార్తీక్ శ్రీనివాస్, వీరన్న, వెంకటేష్,శివ,నిఖిల్, యూత్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి



**మొదటి పేజి తరువాయి :**కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడోసారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, %దీవీఔ%, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

**కేజీ 2 పీజీ ఉచిత నిర్బంద విద్య అందిందా..** కేజీ టు పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు%ౌ% తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. %ఎతీం% ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీలు పెట్టుకొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

**గురుపూజోత్సవం గత ప్రభుత్వంలో జరిగిందా%ౌ**

%గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీచర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీచర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# హైదరాబాద్ పోలీసు విభాగంలో నూతనంగా మహిళా అశ్వీక దళం



**మొదటి పేజి తరువాయి :**వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని,మహిళా మౌంటెడ్ పోలీసుల గస్తీలో మొదటిసారిగా పాల్గొనబోతున్నారని,హైదరాబాద్ నగర పోలీసులు తమ డాగ్ స్క్వాడ్‌నుకూడా విస్తరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న 34 శునకాలతో అధిక పనిభారం ఉన్నందున,ఆ సంఖ్యను 54కు పెంచాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అదనపు శునకాలను ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో విస్తృత శిక్షణ పొందిన తర్వాత బృందంలో చేర్చుకుంటామని,బాంబులు,మాదక ద్రవ్యాలు,నేరస్తుల గుర్తింపువంటి వాటిలో వీటిని వినియోగిస్తామన్నారు. శునకాల నాణ్యతను మెరుగుపరచడానికి ప్రత్యేక కమిటీనికూడా ఏర్పాటు చేసినట్లు,ఈ కమిటీ దేశ వ్యాప్తంగా ఉన్న డాగ్ బ్రీడర్లనుంచి నాణ్యమైన శునకాలను ఏంపిక చేస్తోందన్నారు. మొదటి దశలో 12 శునకాలను సేకరించామని, భవిష్యత్తులో మరికొన్నింటిని తీసుకుంటామని,నూతనంగా స్టేడియంలో నిర్మిస్తున్న ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఇటీవల పరిణామాల నేపథ్యంలో,గోషామహల్ పోలీస్ స్టేడియం ఆవరణలోని గుర్రపు మైదానం,అశ్వికశాలవంటి వాటినికొత్త ప్రదేశానికి మార్చుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కొత్త మౌలిక వసతులకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని,ఈ ప్రాజెక్టులో సిటీ సెక్యూరిటీ వింగ్ కోసం కొత్త భవనాలు,స్వాధీనం చేసుకున్న వాహనాల నిలుపుదల ప్రదేశాలు,కొత్త గుర్రపు శాలలు,పెరేడ్ గ్రౌండ్‌వంటి ఉంటాయని ఆయన తెలిపారు. 11.5 ఏకరాల విస్తీర్ణంలో 60 శునకాలకోసం డాగ్ కెనాల్స్,మౌంటెడ్ యూనిట్‌ను నిర్మిస్తామని,ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు సెప్టెంబరు,8న పూర్తి అవుతాయని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. శనివారం జరిగే సామూహిక గణేష్ విగ్రహల నిమజ్జనంకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు,సుమారు 40 గంటలపాటు నిమజ్జనం సాగబోతుందని,ఈ సంవత్సరం డి.జె.లకు ఏలాంటి అనుమతిలేదని ఆయన స్పష్టం చేశారు. భక్తిలో మతం కాకుండా ప్రజల ఆరోగ్యం ప్రధానమని,ఈ విషయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికూడా పోలీసులకు సహకరిస్తోందని, ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనాన్ని ఉదయం 6.00 గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటలలోపు పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దారా కవిత,సి.ఎస్.డబ్ల్యు. డి.సి.పి. పి. గిరిరాజుతోపాటు గోషామహల్ డివిజన్ ఏ.సి.పి.సుదర్శన్,ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాసులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర ఉడిపి హెూటల్ ప్రారంభం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవేంద్ర ఉడిపి హెూటల్ ను శుక్రవారం ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు స్వాయం ఉపాధి అందించేందుకు అనేక పథకాలు అమలు చేసి ప్రోత్సహించిందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. యువత స్వాయం ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి అందించే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ, నిర్వహకులు భాస్కర్ శెట్టి, చంద్ర శెట్టి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాజ్కుమార్, కుమార స్వామి, ఎస్టీ ప్రేమ్, శ్రీకాంత్, హనుమంతు తదితరలు పాల్గొన్నారు.

## మెహిదీపట్నం సర్కిల్-12 యు.సి.డి. ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేనాను ఘనంగా సత్కరించిన సి.వో.లు-ఆర్.పి.లు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బల్దియా మెహిదీపట్నం సర్కిల్ -12 యు.సి.డి. నూతన ప్రాజెక్టు ఆఫీసర్‌గా ఇంద్రసేనా పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మెహిదీపట్నం ఎల్.ఐ.సి. కాలనీలోగల అంబ గార్డెన్‌లో సి.వో.లు,ఆర్.పి.లు ప్రత్యేకంగా ఆయనను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేనా మాట్లాడుతూ తాను ఇంతకుముందే ఇక్కడి సర్కిల్‌లో పనిచేసిన అనుభవం ఉందని,ముమ్ముందు మహిళా సంఘాలకు మరింత ప్రొత్సాహంను అందిస్తానన్నారు. నూతనంగా మహిళా సంఘాలను తయారు చే సి,మహిళా సాధికారతకు బాటలువేసేందుకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలి

### ఏఈని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష ను కోరారు.శుక్రవారం శేరిలింగంపల్లి మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో ఏఈ శిరీషతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమావేశం అయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరారు. గచ్చిబౌలి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏఈ రషీద్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత రాష్ట్రాలను కేంద్రం ఆదుకోవాలి

**● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ● ఆప్ గోడ పత్రిక విడుదల**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకుండా వరద ప్రభావిత రాష్ట్రాలకు వెంటనే నిధులు అందించి ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. మోదీ ప్రభుత్వం తాలిబాన్ పాలిత ఆఫ్ఘనిస్తాన్‌కు సహాయం పంపుతున్నప్పటికీ, వరదలతో బాధపడుతున్న తెలంగాణ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, ఉత్తర్ ఖండ్ లోని పౌరులకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించడంలో విఫలమవడం దురదృష్టకరం అన్నారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో వరద ప్రభావిత రాష్ట్రాలకు ప్రజలు సహాయం అందించి ఆదుకోవాలని ఆప్ గోడ పత్రిక ను ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, నర్సింగ్ యమునా గౌడ్, జిల్లోజు హేమ, జావీద్ షరీఫ్, దర్శనం రమేష్, రాకేష్ రెడ్డి, తదితరులతో కలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తెలంగాణ, పంజాబ్ తోపాటు కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా లక్షల ఎకరాల్లో పంటలు, ఇళ్లు దెబ్బతినీ ప్రజలు జీవనోపాధి కోల్పోయరని తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ పై కక్షతో ఆప్ పాలిత పంజాబ్ సంక్షోభం పట్ల మోదీ ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తుందని ఆరోపించారు. వరద బాధితుల సహాయార్థం పార్టీ తెలంగాణ వ్యాప్తంగా విరాళాలు స్వీకరిస్తుందని తెలిపారు. ప్రజలు ఉదారంగా స్పందించి సహాయసహకారాలు అందించాలని సుధాకర్ విజ్ఞప్తి చేసారు.

# లక్ష్మీనగర్‌లో రూ లక్ష పలికిన గణపతి లడ్డూ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ ఫేస్ 2 కు చెందిన 'వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినా యక మండపంలో స్వామి వారి లడ్డూ ధర లక్ష రూపాయలు పలికింది. నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయక విగ్రహాన్ని గురువారం రాత్రి ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.అంతకు ముందు మండపం వద్ద స్వామి వారి లడ్డూను వేలం పాట వేయగా, కలువల ధీరజ్, మిట్టపల్లి నిఖిల్ గౌడ్ రూ 1 లక్ష రూపాయలకు గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అదే విధంగా 15 కేజీల లడ్డు ప్రసాదం లక్కీ డ్రా ద్వారా కాలనీ వాసులు ఎన్ ఆర్ స్వామి, జయకుమార్ లు దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడు విగ్రహాన్ని కాలనీలోని పురవీధుల గుండా ఊరేగింపుగా సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ కు తరలించి అక్కడే నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు వగ్గు కార్తీక్, చిందం అజయ్, అయిల శివ, ప్రణయ్ గౌడ్, వగ్గు సాయి తేజ, హరీష్ రెడ్డి, హర్ష, కిరణ్ గౌడ్, వెంకట్, మిట్టపల్లి రాకేష్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, సాయి చరణ్,



అవినా ష్, పృథ్వి,శివ, జశ్వంత్, రోహిత్, యోగి, సంతోష్, రాకేష్, సాయినాథ్, కాలనీ వాసులు వగ్గు మురళీ కృష్ణ, వగ్గు చంద్రశేఖర్ రావు, మిట్టపల్లి విజయ్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ ఋషి, అప్పాల శ్రీనివాస్, ప్రొఫెసర్ అయిల చంద్రయ్య, వర్మ, చంద్రశేఖర్ గుప్త, నాగరాజు, రవి, దినకర్, హరిబాబు, అశోక్ చారి, కృష్ణ, మదుసూదన్ రెడ్డి, గోవర్ధన్ గుప్త, రామ్మో హన చారి, రాజుసాగర్, మిట్టపల్లి చంద్రశేఖర్ గౌడ్, గౌతమ్, యాదగిరి, నేతాజి, బ్రహ్మయ్య, ధర్మారావు, బూమండ్ల సతీష్, శివరామరాజు, కిరణ్, సత్యనారాయణ, రాజి రెడ్డి మరియు మహిళలు చిందం విజయ లక్ష్మి, శ్రీదేవి, పద్మ, యాదలక్ష్మి, సరళ, మనీల, కవిత, పద్మ, అనూష, అరుణ, దివ్య జ్యోతి, లావణ్య, యాదమ్మ, వెంకట లక్ష్మి, రామలక్ష్మి, భాగ్య లక్ష్మి, సుమలత, పావని, సుష్మ తదితరులు పాల్గొన్నారు

# మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యనంద్ రావు, బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లో సలీమ్ ఆధ్వర్యం లో మిలాద్ ఉన్ నబీ జల్సా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హజ రైన వారు ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంత రం వారు మాట్లాడుతూ ఇస్లాం మతంలో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇస్లాం చివరి మత ప్రవక్త ముహమ్మద్ పుట్టినరోజును "ఈద్ మిలాద్ ఉన్ నబీ"గా జరుపుకుంటారని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదినారాయణ, సాధిక్, గౌలీకర్ దినేష్, నవాబ్, సంతోష్ గుప్తా,గణేష్, బాల స్వామి, రాందాసు రాజు ముదిరాజ్ , జానీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నందికంటి శ్రీధర్ పరామర్శ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడకు చెందిన భిక్షపతి,భరత్ నగర్ కు చెందిన నాగరాజులు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసు కున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మ న్ నందికంటి శ్రీధర్ బాధితుల నివాసానికి వెళ్ళి వారిని పరామర్శించారు. బాధితులు ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలు సుకున్నారు. మీరు ధైర్యంగా ఉండాలని, తామంతా అన్ని విధాలా అండగా ఉంటామ ని ఆయన భరోసానిచ్చారు. సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుని, మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆయన కోరు కున్నారు. బాధితులను పరామర్శించిన వారి లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, బాలస్వామి,నాగరాజు రాందాసు తదితరులు ఉన్నారు

## కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం చేసిన ఠాకూర్ లఖన్‌సింగ్- ఠాకూర్ సంజయ్‌సింగ్



అబిడ్స్ జోన్ ఇన్ ఛార్జ్,మేజర్ న్యూస్: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం సాయంత్రం కార్వాన్ చౌరస్తా శ్రీదర్బార్ మైసమ్మ ఆలయం ప్రాంగణంలో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంవద్ద ఠాకూర్ లఖన్ సింగ్,ఠాకూర్ సంజయ్‌సి ంగ్,సాయిరాంల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పది కావడంవల్లనే ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. సీనియర్ నేత వాసం కుమార్,జ్ఞానేశ్వర్ పహిల్వాన్,ఆశోక్,శంకర్ జాదవ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మాల్ఖానానందు జప్తు చేసిన గృహోపకరణాలను కోర్టు ఉత్తర్వు మేరుకు ఈనెల 11వ తేదిన బహిరంగ వేలం పాట

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ వారు ఒక కేసులో జప్తు చేసిన ఆస్తులను అనగా గృహోపకరణాలను కోర్టు ఉత్తర్వుల మేరకు ఈనెల 11వ తేదిన మధ్యాహ్నం 12.00 గంటలకు హిమాయత్‌నగర్‌లోగల విజయా డయాగ్నోస్టిక్ ప్రక్కనగల సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మాల్ఖానానందు బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు సి.సి.ఎస్. డి.సి.పి. జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ వేలం పాట ప్రక్రియలో పాల్గొని వేలం వేయుచున్న గృహోపకరణ వస్తువులను వేలంలో కొనుగోలు చేయవల్సిందిగా డి.సి.పి. తెలిపారు. ఆసక్తి కలిగినవారు వేలం వేయుచున్న గృహోపకరణ వస్తువులు హిమాయత్‌నగర్‌లోగల విజయ డయాగ్నోస్టిక్ ప్రక్కనగల సి.సి.స మాల్ఖానానందు ఒకసారి పరిశీలించుకోవచ్చుఅని డి.సి.పి. పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ఏకనామిక్ ఆఫెన్స వింగ్ టీమ్-9,సెంట్రల్ క్రైమ్ స్టేషన్,బషీర్‌బాగ్,హైదరాబాద్ కార్యాలయంనుందు సంప్రదించవల్సిందిగా డి.సి.పి. కోరారు. హైదరాబాద్ సిటీ పోలీస్ వెబ్ సైట్‌నందు ఈ వివరాలను పూర్తిగా చూసుకోవచ్చని డి.సి.పి. తెలిపారు.

# వైశ్యుల సాధన దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

**-వైశ్యవికాస వేదిక అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ గుప్తా**



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : వైశ్యుల 'ఆత్మగౌరవం-హక్కుల' సాధనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా కొరకు వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9న ఇందిరా పార్కు(ధర్నాచౌక్) వద్ద చేపట్టే 'సాధన దీక్ష'ను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం బషీర్ బాగ్ దేశోద్ధారాక భవన్ లో కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాజకీయలకు ఆతీతంగా నిర్వహించే సాధన దీక్షకు అధిక సంఖ్యలో వైశ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం వైశ్యులకు స్థానిక సంస్థలలో రాజకీయ వాట కల్పించాల్సిందేనని అన్నారు. 15 మున్సిపల్ చైర్మన్, 20 నుంచి 30 జడ్పిటిసి, 50 నుంచి 60 సర్పంచులను తమకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం పేరు చెప్పుకొని కొంతమంది పదవులు అనుభవించి వైశ్య జాతికి కోసం, వైశ్యులలో పేదల కోసం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని అన్నారు. వైశ్య వికాస వేదిక సంఘం ఏర్పడి దాదాపు 8 సంవత్సరాలు నుండి పూర్తిగా పేద వైశ్యుల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ఏకైక సంస్థని అన్నారు. 2023 అక్టోబర్ 1న వైశ్య గర్జన అనే కార్యక్రమాన్ని చేపట్టి తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తిస్థాయిలో కృషి చేసిన ఏకైక సంస్థ వైశ్య వికాస వేదిక అని చెప్పారు. గత నెల నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని 10 డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పదివేల మందితో సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక కోశాధికారి కండె రాంనరేష్, ట్రస్ట్ సభ్యులు కొత్త రవి, కొత్తూరు వీరేందర్, విద్యావంతుల వేదిక సభ్యులు బుద్ధ ప్రవీణ్, శ్రీకాకోళ్ల రాజు గుప్త, మనోహర్, గజవాడ సత్యనారాయణ, మురళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT AT : RAJENDRANAGAR**
**O.S.No. 509 OF 2025**

**Between :**
1. Sri Buddharaju Viswanadharaju
2. Smt Buddharaju pooja

...... **Plaintiffs**

**AND**

1. The Tahsildar, Gandipet Mandal, Gandipet, Rangareddy District-500075.
2. **All Concerned**

...... **Defendants**

**TO**
**All Concerned**

It is hereby informed that the Plaintiffs filed the above O.S. No. 509 of 2025 against the defendants for declaring themselves as the Legal Heirs of Late Buddharaju Prasanna to obtain Legal heir certificate to avoid future complications for properties left behind and for other reliefs.

If Any person(s) having any objection may cause their appearance before the PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT AT : RAJENDRANAGAR on 14.10.2025 at 10.30 A.M. by person or through an advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

**(BY ORDER OF THE COURT)**
**K.V.VISWANADHA RAJU,**
**B.KRUSHNA**
ADVOCATES,
R/o. Kolan Padma Reddy Pride,
KRCR Colony, Road No.5,
Flat No.G-3, Bhachupally,
Medchal-Malkajgiri District-500090.
**Ph.No.9848157167.**

# వినాయక నిమజ్జనానికి జలమండలి తాగునీటి శిబిరాలు

● భక్తుల కోసం 123 వాటర్ క్యాంపులు.. 35 లక్షల వాటర్ ప్యాకెట్లు ● అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. రేపు గణేష్ నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఆయన డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 123 ప్రత్యేక తాగునీటి శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు నగర వ్యాప్తంగా నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన 72 బేబీ పాండ్స్ (నీటి కొలనులు) వద్ద నీటి క్యాంపులు సైతం నిర్వహిస్తోందన్నారు. నగరంలో గణేష్ శోభయాత్ర జరిగే దారి వెంట ఆయా ప్రాంతాలతో పాటు.. ట్యాంక్ బండ్, డా.బీఆర్. అంబేడ్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మొత్తం 35 లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఇప్పటికే 3, 5, 7, 9వ రోజుల్లో నిమజ్జనం కోసం ఓఆర్ఆర్ పరిధిలో ఏర్పాటు చేసిన నీటి కొలనుల వద్ద జలమండలి తాగునీటి శిబిరాలను నిర్వహించింది. ఇవే కాకుండా.. అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందిస్తామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా.. సేవలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నోడల్, రూట్ అధికారుల నియామకం వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాల నిర్వహణ, పర్యవేక్షణ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారుల్ని నియమించినట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా.. ఏరియాకు ఒక రూట్ ఆఫీసర్ ను సైతం నియమించినట్లు పేర్కొన్నారు.అలాగే, మంచినీటి శిబిరాల్లో భక్తులకు మంచినీటిని అందించేందుకు 24 గంటలు షిఫ్టులవారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. రద్దీని బట్టి కొన్ని ప్రాంతాల్లో 24 గంటలు, మరికొన్ని ప్రాంతాల్లో 48 గంటల పాటు మంచినీటి శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. రానున్న 72 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్లోరిన్ లెవెల్స్ పరీక్షించాలన్నారు. భక్తుల రద్దీని బట్టి తాగునీటి వసతి కల్పించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు.. అవసరమైన సమయాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా.. ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సివర్ జెట్టింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు రాకుండా.. పోలీసు, జీహెచ్ఎంసీ, హైడ్రా, నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అటు మిలాద్ ఉన్ నబీ పండగకు ఏర్పాట్లపైనా ఎండీ సమీక్షించారు. నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసే అన్నదాన శిబిరాలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసింది. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ టీమ్(క్యూఏటీ)లు ఎప్పటికప్పుడు వాటర్ క్యాంపుల్లో మంచినీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు క్లోరిన్ లెవల్స్ తగిన మోతాదులో ఉండేలా చూస్తున్నాయి. గణేష్ నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని రూట్లలో ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు, సివరేజీ ఓవర్ఫ్లోలు లేకుండా జలమండలి ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టింది.

## స్పిరిట్ మూవీ రైతు నర్సమ్మ, వెంకటేశ్వర్లను ప్రోత్సహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : 'సరికొత్త కథతో తెరకెక్కిన సినిమా స్పిరిట్ హర్రర్ జోనర్లో మంచి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అందులోనూ ఒక సాధారణ రైతు మహిళ ధైర్యం చేసి తను చిన్ననాటి కలని నెరవేర్చుకుంటూ తన జీవనాధారమైన పశువుల్ని పొలాన్ని కూడా అమ్మి తీసింది అంటే ఆమె పట్టుదలను అభినందించ తగ్గ విషయం అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. స్పిరిట్ మూవీ పోస్టర్ ని లాంచ్ చేసి నరసమ్మ వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలిపారు. సినీ ప్రేక్షకులు ఈ సినిమాను చూసి ఆదరించాలని అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రొడ్యూసర్ రైతు నరసమ్మ మాట్లాడుతూ 8త్ వండర్ సినిమా లో మేము తీసిన స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' సినిమా సెన్సార్ కూడా పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది అని అన్నారు. సెప్టెంబర్ 26న లేదా అక్టోబర్ లేదా 3 న ఈ సినిమాను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సినిమాలో రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీను, ప్రధాన పాత్రలో నటించారు. సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకట రవీంద్రనాథ్ ఎంఎస్., సంగీతం సంతోష్ కావల, సినిమాటోగ్రఫీ పి.భర్త రాజు కమల్, ఎడిటర్ కెవివై పాపారావు వ్యవహరిస్తున్నారు అని చెప్పారు.

# పెన్షన్లు కోసం... ఈ నెల 8న కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

## వీహెచ్ పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వృద్ధులు, వితంతువులు, వికలాంగులు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచి వారి సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, వీహెచ్ పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు విజయ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట వికలాంగులు, పెన్షన్ దారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒంటరి మహిళలకు, వృద్ధులకు, పెన్షన్ దారులకు రూ 2 వేల నుంచి రూ 4వేలు, వికలాంగులకు రూ 4 వేల నుండి 6వేల రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పి కాంగ్రెస్



అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్న ఇచ్చిన హామీ పైన స్పందించక పోవడం మోసపూరితమేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి, వెంటనే పెన్షన్ దారులకు అందించా లని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి నిర సన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపా రు. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పెన్షన్ దారులు, వికలాంగు లు, చేయూత పెన్షన్ దారులు అందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రజా సమస్యల పైన ఎనలేని పోరాటం చేస్తున్నారని వృద్ధుల కోసం వికలాంగుల కోసం ఒంటరి మహిళల కోసం ఓ పెద్దకొడుకులా ఓ పెద్దన్నలా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి మద్దతు పలుకుతూ, మన సమస్యల పరిష్కారానికి అందరూ కదలి రావాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, శ్రీనివా స్,ఆర్ జ్యోతి, శాంతి,లలిత,రజిత, మల్లేష్, గోపమ్మ,మేరీ, నాగేష్,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోనాలికా ఆగస్టులో 10,932 ట్రాక్టర్ల అమ్మకాలతో ఆల్‌టైమ్ రికార్డు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశ నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్, ఎఫ్ వై 26లో మరో మైలురాయిని నమోదు చేసింది. ఆగస్టు నెలలో మొత్తం 10,932 ట్రాక్టర్లను విక్రయించి చరిత్రలోనే అత్యధిక అమ్మకాలను సాధించింది. ఇందులో దేశీయంగా 28 శాతం వృద్ధి కంపెనీకి కొత్త ఉత్సాహాన్ని అందించింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల విశ్వాసం తమ విజయానికి మూలస్తంభమని తెలిపారు. ఆయన పేర్కొంటూ, "దేశీయ మార్కెట్లో శక్తివంతమైన వృద్ధి సాధించడం, రైతుల అవసరాలను తీర్చే మా నిబద్ధతకు నిదర్శనం" అన్నారు. రైతు కేంద్రీకృత దృష్టితో ముందుకు సాగుతున్న సోనాలికా, గతంలోనే తన వెబ్‌సైట్‌లో ట్రాక్టర్ ధరలను ప్రకటించింది. తాజాగా రైతులకు పూర్తి పారదర్శకత కల్పించేందుకు ట్రాక్టర్ సేవా ఖర్చు, విడిభాగాల ధరలను కూడా వెల్లడించింది. దీని వల్ల రైతులకు ఖర్చులపై స్పష్టతతో పాటు పెట్టుబడిపై అధిక లాభం అందేలా చేస్తుందని కంపెనీ తెలిపింది. ఇటీవల ట్రాక్టర్లపై జీఎస్టీ తగ్గింపును స్వాగతించిన సోనాలికా, ఇది రైతులు ఆధునిక సాంకేతికతతో కూడిన ట్రాక్టర్లను సులభంగా స్వీకరించేందుకు దోహదం చేస్తుందని పేర్కొంది. రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం తమ ప్రధాన లక్ష్యమని సోనాలికా స్పష్టం చేసింది.

## ధన్వంతరి బాధితులకు న్యాయం చేయాలి

డిఏఐఏ సభ్యుల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ ఆస్తులను ప్రభుత్వం అమ్మి బాధితులకు న్యాయం చేయాలని ధన్వంతరి అగ్రిగోల్డ్ ఇన్వెస్టర్ అసోసియేషన్( డి ఏ ఐ ఏ) అధ్యక్షుడు అన్నం రాజు నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మాజీ అధ్యక్షుడు ఆత్రేయ శర్మ సెక్రటరీ అచ్యుతానంద రావు మాజీ ఉపాధ్యక్షుడు సుశీర్ల నరసింహమూర్తి కుంభమూరి హరీష్ శర్మ తదితరులతో కలిసి అధ్యక్షుడు మాట్లాడారు. ధన్వంతరి సంస్థ డైరెక్టర్ కమలాకర్ శర్మ తన ఆస్తులను అమ్మి బాధితులకు ఇవ్వాలని నాంపల్లి ఎం.ఎస్.జే కోర్టు ఇచ్చిన తీర్పు ను ప్రభుత్వం అమలు చేయాలి. దాదాపు 1700 మంది బాధితులు, దాదాపు 220 కోట్లు అతనికి ఇచ్చి మోసపోయారని ఆవేదన చెందారు. తమ ఆవేదనను గుర్తించి ప్రభుత్వం అతని ఆస్తులను లెక్క తీసి తమ పెట్టుబడులకు అనుగుణంగా అందించాలని కోరారు.



మౌలాలి డివిజన్ లోని పలు కాలనీలలో వివిధ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు షేక్ జాన్ బీ, సునీత, పద్మావతి, నాయకులు నరసింహ, మల్లేష్, పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు **–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ యాదవ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి పలు వినాయక మండపా లను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- హెచ్‌ఎమ్‌ఏటి లో ఉత్తమ ఆచార్యులకు సత్కారం
- ఉత్తమ మహిళా హోమియో టీచర్ అవార్డులు ప్రధానం






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిమాయత్ నగర్ లోని హెచ్‌ఎమ్‌ఏటి భవనంలో పలువురు సీనియర్ హోమియో గురువులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకల్లో హోమియో గురువులు డాక్టర్ శివ శంకర్ పూణపరెడ్డి డాక్టర్ జి జనార్ధన్ రెడ్డి లను ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తు చేశారు. సువరుణ ట్రస్ట్, గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్, హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ప్రొఫెసర్ డాక్టర్ బి అరుణ 63వ జయంతిని పురస్కరించుకొని ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ఉత్తమ మహిళ హోమియో టీచర్ 2025 అవార్డును పూనే , భారతి విద్యా పీట్ డీన్, ప్రొఫెసర్ డాక్టర్ అనిత పాటిల్ కు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆర్గానియన్ ఇన్ టుడేస్ ఫారిలిన్స్ అనే అంశంపై ఓరియంటేషన్ నిర్వహించారు. అనంతరం హోమియో ఎండి లో, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది టాపర్స్ కు అవార్డులను అందజేశారు. అనంతరం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనివాస్, వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని కీర్తించారు. ఉపాధ్యాయుడు లేని సమాజం వక్రమార్గంలో నడుస్తుందని అన్నారు. ఉపాధ్యాయుడి స్థానం నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణ అందరికీ ఆదర్శం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్‌ఏటి ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాదరావు, తెలంగాణ ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ లింగరాజు, జిమ్స్ హెల్త్ కేర్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ పవస్కర్, హంస హోమియోపతి కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఉమేష్ అక్కల దేవి, డాక్టర్ మాణిక్ ప్రభు, జై సూర్య పూర్తి శ్రీరాములు ప్రభుత్వ హోమియో కళాశాల ఆచార్యులు, , ఎమ్మెన్నార్, దేవ్స్ , గురునానక్ హోమియో కళాశాలల ఆచార్యులు, యువ డాక్టర్లు, హోమియో విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 'విఘ్నాధిపతి'ని నిత్యం ఆరాధించాలి : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ విఘ్నాధిపతి గణేశుడిని అనునిత్యం ఆరా ధించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మౌలాలి 138 డివిజన్ లోని పలు ప్రాంతాల్లో గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. మౌలాలి చౌరస్తాలో వినాయక చవితి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా మైనంపల్లి, ఆఫీసర్స్ కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, హనుమాన్ నగర్ లతో పాటు, ఆనంద్ బాగ్, మల్కాజిగిరిలోని గణేష్ మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలలో ఆయన పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం, తీర్థ ప్రసాదం అందుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడు తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయన్నారు. వినాయక విగ్రహా ల ఊరేగిం పు యువతకు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహన్ని ఇస్తాయని తెలిపారు. ప్రతి రోజు గణపతి దేవుడుని పూజించ టం వల్ల సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలు సిద్ధిస్తా యన్నారు. విగ్రహాలు నిమజ్జనోత్సవాన్ని ప్రశాం తంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమా లలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఇన్ చార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బికే శీని వాస్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ సలీం, సీనియర్ నాయకులు వెంకన్న, ఫరూక్, ఎండీ షకీల్,సలీం, మంద భాస్కర్, మహిళా నాయకురాలు షేక్ జాన్ బీ, సునీత, పద్మావతి, చందు, శ్రీను, యూసుఫ్, నరసింహ, మల్లేష్, పాండురంగాచారి, జగదీశ్, ప్రేమ్, చరణ్, మల్కాజిగిరి యూత్ వైస్ ప్రెసిడెంట్ అజయ్, కుమార్, సాయి, సతీష్, బన్నీ,లక్ష్మణ్, కిట్టు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ విగ్రహాల నిమజ్జనం ముగిసేందుకు నగర ట్రాఫిక్ పోలీసులు పూర్తి ఏర్పాట్లు

### –ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపుకు చేరిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా జంట నగరంలో సామూహిక గణేష్ విగ్రహాల నిమజ్జనం శోభయాత్రవల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని,18కిలోల మేరకు కొనసాగే ఈ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పూర్తి దృష్టిని కేంద్రీకరించడం జరిగింద ని నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాంపల్లిలోని ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక గణేష్ నిమజ్జనం శోభయాత్ర బాలాపూర్‌నుంచి ప్రారంభంఅయి,పురవీధులగుండా ట్యాంక్‌బాండ్‌లో ముగుస్తుందని,ఈ వేడుకలను తిలకించేందుకు సుమారు 10లక్షల మేరకు భక్తులు తరలివస్తున్నట్లు అంచనా వేసినట్లు ఆయన చెప్పారు. వినాయక విగ్రహాల వాహనాలను సాఫీగా నిమజ్జనంకు బయలుదేరేవిధంగా నగర ట్రాఫిక్ పోలీసులు పూర్తి ఏర్పాట్లు చేపట్టిందని, రద్దీ ప్రాంతాల్లో తాత్కలికంగా ఇతర మార్గంకు దారిని మళ్ళిస్తున్నట్లు ,రోడ్లమీద గుంతలను బల్దియా అధికారులతో మరమ్మతు పనులు చేపట్టినట్లు, విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండా సంబంధిత అధికారుల కు,విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా చెట్ల కొమ్మలమీద పడిన విద్యుత్ వైర్లనుకూడ కత్తిరించడం జరిగిందన్నారు. తాగునీటి పంపిణీ, టాయ్‌లెట్స్,వాచ్ టవర్స్,సి.సి.టి.వి. కెమెరాలు ,పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌వంటి సౌకర్యాలనుకూడా ట్యాంక్‌బాండ్‌వద్ద ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్టీసి బస్సులనుకూడా దారిమళ్ళించి, వేరే మార్గంలో బస్సులు నడిపేవిధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు, నిమజ్జనంను తిలకించేందుకు ఆర్టీసి బస్సులుకూడా శనివారం ట్యాంక్‌బాండ్ పరిసరాలకు ప్రయాణి కులను ప్రత్యేకంగా చేరవేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ నిమజ్జనంకు ప్రత్యేకంగా 3,183 మంది ట్రాఫిక్ పోలీసులతోపాటు ఇతర ప్రాంతాలనుంచికూడ పోలీసులను రంగంలోకి దింపినట్లు,రెండు షిఫ్ట్‌ల్లో వీరు విధులు నిర్వహిస్తురని,40 హై రైజ్ కెమెరాలనుకూడ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం నిమజ్జనంకోసం ప్రత్యేకంగా 80 మంది ట్రాఫిక్ పోలీసులను రంగంలోకి దింపినట్లు,ఈ విగ్రహం ఖైరతాబాద్‌నుంచి బయలుదేరి,హుస్సేన్‌సాగర్‌కు చేరేందుకు రెండున్నర కిలో మీటర్ల దూరంవరకు వినాయక విగ్ర హం నిమజ్జనం శోభయాత్ర కొనసాగి,చివరగా ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నెం.4వద్ద ఖైరతాబాద్ బడా గణేష్‌ను నిమజ్జం చేస్తారని జాయింట్ సి.పి. తెలిపారు. వినాయక నిమజ్జనం శోభయాత్ర శనివారం ప్రారంభం అయి,ఆదివారం సాయంత్రంవరకు పూర్తిగా ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్–1 డి.సి.పి. రాహుల్ హెగ్డే,ట్రాఫిక్ –2 డి.సి.పి. ఎస్. శ్రీనివాస్,ట్రాఫిక్–3 డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు తదితర ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్‌పై అవగాహన!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ షీటీమ్‌తో కలసి ఐఏఎస్ అకాడమీ కోచింగ్ తీసుకునే స్టుడెంట్స్‌కోసం సెల్ఫ్‌డిఫెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో నిర్వహించారు. మాస్టర్ లక్ష్మి, మాస్టర్ వి.రవి, సాయి గ్రూప్ గ్రూప్ ఛైర్మెన్ స్వామిరెడ్డి, షీటీం ఉమెన్ ఎస్ఐ పాకీజా అతిథులుగా పాల్గొన్నారు. ట్రైనర్స్ కరాటే మాస్టర్స్– కన్నన్ గౌడ్, విక్కీ మల్లేష్ ,నారాయణ, బాలప్రసాద్, శైలజ, కళ్యాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ జగపతి(స్త్రీశక్తి ).

## 'మండలి' శత జయంతి.. స్మారక పురస్కారాల ప్రదానం, కవిస్మేళనం...!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కమలాకర చారిటబుల్ ట్రస్టు ,కమలాకర లలిత కళాభారతి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో మండలి కృష్ణారావు 100జయంతి వేడుకను నిర్వహించారు. డా.విజయభాస్కర్ రంగస్థలం, ఉదయ్ అరేటి(లండన్),ప్రొ.ప్రమీల,ప్రొ.వి.పార్వతి, ప్రొ.కరుణాదేవి, ప్రొ.సుమబిందు, ప్రొ.శ్రీలక్ష్మి, ప్రొ.అచ్యుతాదేవి–లను సత్కరించి స్మారక పురస్కారాలను ప్రదానం చేసారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్, వ్యాఖ్యాన ప్రవీణ ,కవి పెద్దూరి వెంకటదాసు, , ఎన్వీ రఘువీర్ ప్రతాప్, వరలక్ష్మి, కొమ్ము వరలక్ష్మి, డా.నాగేశ్వరరావు, మిద్దె సురేశ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దూరి ఆధ్వర్యంలో కవిసమ్మేళనం నిర్వహించారు.

## హైదరాబాద్ ఇంటీరియర్స్‌పై సగటు ఖర్చు రూ.4.9 లక్షలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ హోమ్ ఇంటీరియర్స్ మార్కెట్ వేగంగా పెరుగుతుండగా, 2030 నాటికి 2.9 బిలియన్ డాలర్లకు చేరుతుందని మ్యాజిక్‌బ్రిక్స్ తాజా నివేదిక పేర్కొంటూ, హైదరాబాద్ గృహ యజమానులు ఇంటీరియర్స్‌పై సగటున రూ.4.9 లక్షలు ఖర్చు చేస్తున్నారని, ఇది ఢిల్లీ (రూ.5.8 లక్షలు) మరియు బెంగళూరు (రూ.5.2 లక్షలు) కంటే తక్కువగా ఉండి, సరైన ఇంటీరియర్స్ ఒక ఆస్తి రీసేల్ విలువను 70 శాతం వరకు పెంచగలదని, అద్దె విలువలు కూడా 10, 45 శాతం వరకు పెరగవచ్చని, మార్కెట్‌లో 95 శాతం వాటా 2, 3 బీహెచ్కే యూనిట్లదేనని, రూ.75 లక్షలు రూ.2 కోట్లు మరియు రూ.2 5 కోట్ల గృహాలు కలిపి 49 శాతం ఆక్రమిస్తున్నాయని, 60 శాతం పైగా గృహ యజమానులు రూ.5, 15 లక్షల వరకు ఇంటీరియర్స్‌పై పెట్టుబడి పెడుతుండగా అధిక బడ్జెట్ ఫుల్ హోమ్ డిజైన్‌పై ఆసక్తి పెరుగుతోందని, మొత్తం ఖర్చులో బెడ్‌రూమ్స్ (రూ.1.7 లక్షలు 40 శాతం ) మరియు కిచెన్స్ (రూ.1.5 లక్షలు 31 శాతం)పై అధిక భాగం వెళ్తుండగా స్టోరేజ్ కీలక అంశంగా మారి వార్డ్రోబ్స్, కేబినెట్లు కలిపి 66 శాతం వాటా కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది.

# 'సాహితీకిరణం' పొత్తూరి సుబ్బారావుకు 'కీర్తిపురస్కారం'!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పత్రికా రచనలో 'సాహితీకిరణం' సంపాదకులు , సాహితీవేత్త పొత్తూరి సుబ్బారావు సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు. తనకు ఈ పురస్కారం రావడం పట్ల పొత్తూరి సుబ్బారావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. పొత్తూరి సుబ్బారావు ఉమ్మడి ఏపీ ప్రభుత్వ సమాచారశాఖలో పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. 2007న పదవీవిరమణ అనంతరం 2009లో పొత్తూరి సుబ్బారావు సాహితీకిరణం సాహిత్యమాసపత్రికను ప్రారంభించారు.'వ్యంజకా లు'- అని కవిత్వంలో కొత్త సాహితీప్రక్రియను పొత్తూరి సుబ్బారావు ప్రారంభించడం విశేషం!! వర్ధమాన కవులకు, లబ్ధప్రతిష్టులైన కవులు ,రచయితలకు ఈ పత్రిక ఓ వేదికగా నిలుస్తుంది.సాహితీకారులకు వివిధ ప్రక్రియల్లో పోటీలను నిర్వహించి బహుమతులను అందిస్తున్నారు. సాహితీకిరణం సంస్థ ద్వారా సాహితీకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 9కవితాసంపుటాలు, 1 కథల సంపుటి, వ్యాససంపుటి2, సంపాదకత్వం 1 , స్వీయ సంపాదకీయాల సంపుటి 1...వీరి కలం నుండి వెలువడ్డాయి.ఆంధ్రసారస్వత ఉగాది పురస్కారం, ఎక్స్‌రే పురస్కారం, విశ్వదాత పురస్కారం, ,రంగస్థల పురస్కారం, వంశీ గరుడవేగ పురస్కారం, డా.కేవీరమణ ఎక్స్‌లెన్సీ పురస్కారం, ఏపీ ప్రభుత్వ భాషా సేవా పురస్కారంలతో పాటు వివిధ సాహితీసంస్థలు నుండి ఎన్నో పురస్కారాలను, సత్కారాలను అందుకున్నారు రెండు తెలుగు రాష్ట్రాల్లో :ఎలు సాహితీకార్యక్రమాలకు అతిథిగానూ ,అధ్యక్షత స్థానంలోనూ బాధ్యతలు నిర్వహించడం విశేషం.పొత్తూరి సుబ్బారావు.కవితాసంపుటాలు ఇవే-పిచ్చుక గూళ్ళు, పుడమితల్లికి సంకెళ్ళు, మనోహర దృశ్యం, హృదయవేదన వనంలో, కొత్తపొద్దు పొడుపు కోసం, వారితీరేవేరు, స్తబ్దత నుండి సమరం వైపు, సుమసోయగాలు, రాళ్ళూ చిగురిస్తాయి,తొలికిరణాలు!! కథల సంపుటి-సంస్కర్తలొస్తున్నారు జాగ్రత్త.వ్యాససంపుటి-అక్షరం అమృతం, సుప్రభాత భావనలు. ప్రజాభిమాన పాత్రికేయులు డా.పొత్తూరి వెంకటేశ్వరరావు ప్రముఖుల వ్యాసాలకు సంపాదకత్వం వహించారు. పలు సాహితీసంస్థలు పొత్తూరికి కీర్తి పురస్కారం పట్ల హర్షం వ్యక్తం చే స్తున్నారు .బహుముఖ ప్రజ్ఞతో సాహితీ కిరణమై వెలుగుతున్న పొత్తూరికి 'కీర్తి'పురస్కారాలెన్నో రావాలని ఆత్మీయులు, సాహితీవేత్తలు, సంస్థలు ఆకాంక్షిస్తూ.పొత్తూరిని అభినందిస్తున్నారు!!

## హైదరాబాద్‌లో తొలి సారి ఏఎస్‌ఎంఈ ఆధ్వర్యంలో ప్రతిష్టకరమైన ఐఎంఈసిఈ 2025 ప్రారంభం

మాదాపూర్ మేజర్ న్యూస్ : అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్‌ఎంఈ) ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ మెకానికల్ ఇంజనీరింగ్ కాంగ్రెస్ అండ్ ఎక్స్‌పోజిషన్ (ఐఎంఈసిఈ) తొలి భారత ఎడిషన్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 10 నుండి 13 వరకు హైటెక్‌సిటీలోని అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మహాసభ జరుగనుంది.ప్రతీ ఏటా అమెరికాలోనే జరిగే ఈ ప్రతిష్టాత్మక సదస్సు తొలిసారిగా అమెరికా అవతల భారత్‌లో నిర్వహించబడటం విశేషం. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొననున్నారు.కీనోట్ స్పీకర్లలో డా. బాబాసాహెబ్ కళ్యాణి (భారత్ ఫోర్జ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్), టామ్ కోస్టాబైల్ (ఏఎస్‌ఎంఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈఓ), డా. లెస్టర్ కె. సు (ఏఎస్‌ఎంఈ అధ్యక్షుడు 2025%-%26), డా. కళైసెల్వి ఎన్. (సిఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డిఎస్‌ఐఆర్ కార్యదర్శి), పవన్ కుమార్ చందన (స్కైరూట్ ఏరోస్పేస్ ఫౌండర్) వంటి ప్రముఖులు ఉన్నారు.అలాగే సుసాన్ ఇప్రి-బ్రౌన్, డా. యోగి గోస్వామి, డా. జితేంద్ర శర్మ, శివకుమార్ కల్యాణరామన్, డా. కనకసభాపతి సుబ్రహ్మణియన్, డా. మహంతేశ్ హిరేమత్, స్టెఫనీ వియోలా,




సౌమేంద్ర బెనర్జీ, డా. జోసెలిన్ గాడిన్, డా. ఎన్. శరవణన్, డా. అంషుమన్ అవస్థి, డా. ప్రదీప్ సలపక్కం తదితరులు ప్రసంగించనున్నారు.సాంకేతికత, ఆవిష్కరణలు, జ్ఞాన వినిమయం, ఆలోచనా నాయకత్వానికి ఈ కాంగ్రెస్ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. దాదాపు 1,500 మంది ప్రతినిధులు పాల్గొనే ఈ మహాసభ ద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఇంజినీరింగ్ మ్యాప్‌పై మరో మైలురాయిగా నిలవనుంది.

# రక్తమూలుగ మార్పిడితో వందల మందికి కొత్త జీవితం,

**● కిమ్స్ ఆస్పత్రిలో పదేళ్లుగా రక్తమూలుగ మార్పిడి, ● అంతర్జాతీయ స్థాయి వైద్యం అందుబాటులో, ● విజయోత్సవాలలో వివరించిన డాక్టర్ నరేంద్రకుమార్ తోట**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రక్తానికి సంబంధించి అనేక సమస్యలుంటాయి. రక్తక్యాన్సర్‌తో పాటు సికిల్ సెల్ డిసీజ్, థలసీమియా, ఎప్లాస్టిక్ ఎనీమియా.. ఇలాంటి అనేక సమస్యలకు రక్తమూలుగను (బోన్ మ్యారో) మార్చడం ఒక్కటే పరిష్కారం. అయితే అందులో చాలా సమస్యలుంటాయి. గతంలో ఉమ్మడి ,పెద్ద కుటుంబాలు ఉండడంతో ఎక్కువ మంది పిల్లలు ఉండేవారు. అందువల్ల రక్తమూలుగ దాతల విషయంలో ఇబ్బంది అయ్యేది కాదు.కానీ ఇప్పుడు చిన్న కుటుంబాలు కావడంతో ఎవరికైనా అవసరమైతే అదే కుటుంబానికి చెందిన దాతలు దొరకడం కష్టం అవుతోంది. అలాంటప్పుడు 50% మ్యాచ్ ఉన్నా కూడా వైద్యరంగంలో వచ్చిన సరికొత్త పరిజ్ఞానంతో మూలుగ మార్పిడి విజయవంతంగా చేయొచ్చు. అలాంటి పరిజ్ఞా న్నా ని కిమ్స్ ఆస్పత్రి సమకూర్చుకుంది. ఈ విషయాలను ఆస్పత్రికి చెందిన హెమటో ఆంకాలజీ, స్టెమ్ సెల్, బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగాధిపతి డాక్టర్ నరేందర్ కుమార్ తోట ఆస్పత్రిలో జరిగిన 10 ఏళ్ల విజయోత్సవ కార్యక్రమంలో వివరించారు. ఈ పదేళ్ల విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఫిలాన్తరోపిస్ట్ లు సుధారెడ్డి, పింకీ రెడ్డిలు, కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డా. భాస్కర్ రావు, కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈఓ డా. అభినయ్, మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు లు హాజరైనారు. ఈ సందర్భంగా డా. నరేంద్ర కుమార్ తోట మాట్లాడుతూ 'రక్తమూలుగ మార్పిడి విషయంలో కిమ్స్ ఆస్పత్రి గణనీయమైన విజయాలు సాధించింది. ఒక రకంగా చెప్పాలంటే హైదరాబాద్‌లో ఈ తరహా చికిత్సలు మొదలు పెట్టిన మొట్టమొదటి ఆస్పత్రి ఇదే కావడం మా అందరికీ గర్వకారణం. రక్తమూలుగను మార్చడమే కాకుండా, ఆ తర్వాత కూడా రోగిని అత్యంత జాగ్రత్తగా కాపాడుకుంటూ ఆ చికిత్స విజయవంతం అయ్యేలా చూడడంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటన్నింటినీ అధిగమిస్తూ పదేళ్లుగా అత్యంత ఎక్కువ విజయాల శాతంతో ముందడుగు వేస్తున్నాం. ఈ విషయంలో జాతీయ సగటు కంటే కూడా కిమ్స్ ఆస్పత్రిలో విజయాల రేటు ఎక్కువ ఉండడం మాకు గర్వకారణం. ఇక్కడ ఉన్న నిపుణులు, ఉన్న అత్యాధునిక సదుపాయాలే అందుకు కారణం. గతం లో రక్తక్యాన్సర్ వచ్చినా, మరే సమస్య వచ్చినా రక్తమూలుగ మార్పించుకోవాలంటే రాయవెల్లూరులోని సీఎంసీకి, ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. హైదరాబాద్‌లోనే అందుబాటులో అన్నిరకాల ఆధునిక చికిత్సలు వచ్చాయి. గడిచిన పదేళ్లలో 150 మందికి పైగా రోగులకు రక్తమూలుగ మార్పిడి చేసి, వారికి సత్ఫలితాలు అందించాం. క్యాన్సర్ కేసుల్లో రక్తమూలుగ మార్పిడి 50% మ్యాచ్ అయినా చేయడం చాలా సులభమే. కానీ, సికిల్ సెల్ ఎనీమియా, థలసీమియా, ఎప్లాస్టిక్ ఎనీమియా లాంటి కేసుల్లో అది చాలా కష్టం. మంచిఫలితాలు ఒక పట్టాన రావు. అయినా కూడా అలాంటి కేసులకు సైతం ఈ ఆస్పత్రిలో విజయవంతంగా రక్తమూలుగను మార్పిడి చేశాం. పెద్దలతో పాటు పిల్లలకూ ఇలాంటివి చేసి, మంచి ఫలితాలు సాధించాం. కేవలం భారతీయులకు మాత్రమే కాకుండా పలు ఆఫ్రికన్ దేశాలు, గల్ఫ్ దేశాల రోగులకు కూడా ఇలాంటి 50% మ్యాచ్ ఉన్నప్పుడూ మార్పిడి చేశాం. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలోనే ఇక్కడ కూడా మార్పిడి చికిత్స చేస్తున్నా, ఇక్కడ ఇన్ఫెక్షన్ల రేటు ఎక్కువ ఉండడం అతిపెద్ద సమస్యగా ఉంటోంది. చికిత్స చేయించు కున్న తర్వాత ఇన్ఫెక్షన్ల బారిన పడితే కోలుకోవడం కష్టమవుతుంది. వాటి బారిన పడకుండా చూసుకోవడం చాలా ముఖ్యం.ఈ కార్యక్రమానికి గతంలో బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నవారితో పాటు వారికి రక్తమూలుగను దానం చేసిన దాతలు కూడా రావడం ఎంతో సంతోషకరం. వీరంతా ముందుకొచ్చి మూలుగ దానం చేయడం వల్లే ఇంతమంది జీవితాలు ఇప్పుడు బాగున్నాయి. మరింతమంది ఈ విషయంలో అవగాహన పెంపొందించుకుని, రక్తమూలుగను దానం చేయడం ద్వారా మరికొందరి ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నాం" అని డాక్టర్ నరేందర్ కుమార్ తోట తెలిపారు.

## కోఠి ఉమెన్స్ కాలేజీలో విద్యార్థుల కిడ్నాప్ వార్తపై సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం-ఇన్‌స్పెక్టర్ కె. నరసింహ

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్: కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో 20 మంది విద్యార్థిలు కనిపించకుండా పోయారని,మహిళల అక్రమ రవాణా జరుగుతుందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని,అదంతా బూటకమని,ఇలాంటి తప్పుడు వందతులను ఏవరుకూడా నమ్మవద్దని సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కె. నరసింహ శుక్రవారం సాయంత్రం ప్రత్యేకంగా జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారంపై తాము పూర్తి విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నామని, ఇప్పటివరకు తమ పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి సంఘటన జరుగలేదని, ఏలాంటి విద్యార్థిని కనిపించకుండా పోయిందంటూ ఏలాంటి ఫిర్యాదుగాని రాలేదన్నారు. ఈ తప్పుడు సందేశబూలు అవసరంలేని వారిని మరింత భయాందోళనను కలిగించడమేగాక, సంస్థ ప్రతిష్టను దెబ్బతీస్తుందని, వదంతులు ఏమాత్రం నమ్మవద్దంటూ ప్రత్యేకంగా జారీచేసిన ప్రకటనలో ఇన్‌స్పెక్టర్ కె. నరసింహ కోరారు.

## కార్యశాల!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో సేవా పక్షం కార్య శాల జరిగింది. ఈ సమావేశం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాం చందర్ రావు, సంస్థాగత కార్య దర్శి చంద్ర శేఖర్ తివారి, జిల్లాల అధ్యక్షులు, నేతలు పాల్గొన్నారు. సేవా పక్షం కన్వీనర్ శాసన మండలి సభ్యులు మల్క కొమరయ్య, కో కన్వీనర్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి కార్య శాల గురించి వివరాలు అందించారు. ఈ సేవ పక్షం సభ్యులు శ్రీ వీరేందర్ గౌడ్, శ్రీ రాజ శేఖర్ రెడ్డి, శ్రీ గణేష్ సేవా పక్షం ముందు ముందు చేయ బోయే కార్య క్రమాల ను కూడా వివరించారు.

## కవితా గానం!! :



మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుక త్యాగరాయ గానసభలో జరిగింది.కవి వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకట దాసు ఆధ్వర్యంలో కవిసమ్మేళనం స్ఫూర్తి వంతంగా జరిగింది:/ముషీరాబాద్ మేజర్ న్యూస్

## వెంగళరావునగర్ గణేశుని దర్శించుకున్న కేకే, మేయర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెంగళరావునగర్ కాలనీ శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇ.నర్సింగ్‌రావు, నారాయణ, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, శ్రీరామ్ నగర్, పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, గోపినగర్ లలో పలు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమర్జన పూజ కార్యక్రమాలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి నిమర్జన కార్యక్రమాలను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను ప్రతిష్టించి భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ప్రజలు, భక్తులు, నిర్వాహకులు సమన్వయము పాటిస్తూ.. పోలీస్, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో నిమర్జనం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, యువ నాయకులు ప్రీతం మిర్యాల, దాకయ్య గౌడ్, వినయ్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, రమేష్, మహేందర్, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, అలీ, మహేందర్ సింగ్, రాజశేఖర్, రంజిత్ సాగర్, రవికిరణ్, సత్యనారాయణ, రమేష్, శ్రీకాంత్, సుమన్, సాయికిరబ్ గౌడ్, సమీర్, సాయి, వినాయ్, నాందేవ్, నరేందర్, సలీం, ఉమా, అఖిల్, భరత్ మహిళలు స్వరూప, లక్ష్మి, సుధారాణి, సౌజన్య, జయ, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపుత్ర యూత్ అసోసియేషన్ గణనాదుడి నవరాత్రి ఉత్సవాలు

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షుడు నేనావత్ సూర్యనాయక్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శ్రీ గాయత్రినగర్ కాలనీ లో గణనాధుడి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణపుత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నరసింహ నాయక్ అద్యక్షతన నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సూర్యనాయక్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తి శ్రద్దలతో ఘనంగా ఉత్సవాలను నిర్వహించిన మాదిరిగానే స్వామి వారి నిమజ్జనం కార్యక్రమం కూడా ప్రశాంతవాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూర్యనాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్ నాయక్, రాజేష్ నాయక్, సిద్దూనాయక్, కళ్యాణ్‌నాయక్, అనిల్ నాయక్, ప్రశాంత్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఈశ్వర్‌నాయక్, రాములు నాయక్, శ్రీనివాస్‌నాయక్, భాను, మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన టీఎన్‌జిఓ జిల్లా నేతలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని నగరానికి తిరిగివచ్చిన టి.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీని బుధవారంర జిల్లా సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు జె. బాల్‌రాజ్,కె.ఆర్.రాజ్‌కుమార్,ముఖీమ్ ఖురేషి,వైదిక్,శ్రీధర్‌తోపాటు గడ్డం జ్ఞానేశ్వర్,ముస్తఫా,వహీద్,సోఫియాన్, రాహుల్ తదితరులు పాల్గొని ముజీబ్‌హుస్సేనీ ఘనంగా సత్కరించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ పవిత్ర కాబా ప్రార్థన స్థలంలో సి.ఎం. రేవంత్‌రెడ్డి,వారి కార్యవర్గం, టిఎన్‌జివోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, తెలంగాణ ఉదో యగులు,ప్రజలందరు సుఖ,సంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

## 5లక్షల వేయి నూట పదహారు రూపాయలు పలికిన ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి వారి గణనాధుడి లడ్డూ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీ మండపంలో ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహాగణపతి దగ్గర భక్తి శ్రద్దలతో నవరాత్రులు పూజలందుకున్న పవిత్ర లడ్డూని అసోసియేషన్ యూత్ గ్రౌండ్‌లో మహా ప్రసాదంలడ్డూ వేలం పాట నిర్వహించారు. కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవాలని ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు ఈ వేలం పాట పోటీలో ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన ప్రముఖ బిల్డర్ దంపతులు భీరం శంకర్‌రెడ్డి శ్రీ లతారెడ్డి లు 5, 01,1116/ రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రసిడెంట్ బాలాజీనాద్, కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, ఘంటా శేషు, సుదర్శన్‌రెడ్డి, విగ్రహ దాత శ్రీకాంత్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కమిటి డైరెక్టర్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్డోని శ్రీధర్‌గౌడ్, కోశాధికారి అశోక్‌కుమార్, రవికాంత్, సభ్యులు ఎ. దామోదర్‌రెడ్డి, కోటి శ్రీనివాస్‌రావు, జిఎస్‌ఆర్ మూర్తి, యువిఎన్ బాబు, సిహెచ్ జానకిరామ్, జి. మాధవరావు, ఎస్. జయసింహ, ఎస్ హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలాలిలో...ఘనంగా మిలాద్ ఉన్ నబీ

## అన్నదానం, రక్తదానం నిర్వహించిన ముస్లిం యువకులు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138వ డివిజన్ పరిధిలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో 'మిలద్ ఉన్ నబీ' వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా జోయాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో స్థానిక ముస్లిం యువకులు పాల్గొని రక్తందానం చేశారు. ఈ శిబిరాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్, మహ్మద్ ఉస్మాన్ లు సందర్శించారు. అనంతరం భరత్ నగర్ చౌరస్తాలో సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన 'మిలద్ ఉన్ నబీ' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వీర సలీమ్,జమీల్, అజమ్, ముజీబ్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలి సి జరుపుకున్న ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలస్వామి, రాందాసు రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి:-గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :గురువులు అందించిన విజ్ఞానం మద్యపానం వల్ల బలైపోతుందని , మద్యం అలవాటును మానివేసేలా రెండు తెలుగు రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు , బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి గోపరాజు రవి అభిప్రాయపడ్డారు. గొప్పగా చేసుకుంటున్న ఉపాధ్యాయ దినోత్సవాల స్ఫూర్తిని జీవితంలో పాటించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. మద్యం వ్యాపారం ప్రభుత్వాలకు లాభం తెచ్చిపెడుతుందనేది వాస్తమే ఐనా ప్రజల ఆరోగ్యాలు బలి అయిపోవడం విచారకరమే కదా అని ఆయన వాపోయారు. ఒకవైపు ప్రజల్ని తాగించి మరోవైపు ఆరోగ్యపథకాలతో రాయితీలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని, తాగే అలవాటు ఉన్నవారికి అన్ని ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని గోపరాజు పేర్కొన్నారు. చెడు అలవాట్ల బారిన పడిన వారికి ప్రభుత్వం పథకాలు అందకుంటే ప్రభుత్వానికి ఒక వైపు ఆదాయం మిగటడమే గాక మరో వైపు ప్రజల ఆరోగ్యం బాగుపడే అవకాశం ఉంటుందని,చెడు అలవాట్ల బారిన పడవద్దనే భయం ప్రజలకు ఉండాలని గోపరాజు రవి అన్నారు. ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేసే దళారులను గుర్తించి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గోపరాజు రవి కోరారు. ప్రభుత్వాలు , మేధావులు ఎన్ని ప్రయిత్నాలు చేసినా మద్యపాన నిషేధం స్వప్నం నిజం కాకపోవడం విషాదమని అన్నారు.

## వేలంపాటలో గణేష్ లడ్డూలను దక్కించుకున్న... గుంటి యాదగిరి సాగర్,దయాకర్ సాగర్



మాదాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ లో గల్లీ కా గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గుంటి యాదగిరి సాగర్,దయాకర్ సాగర్ లు పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో మొదటి లడ్డూను రూ. 2,10,000 వేలకు గుంటి యాదగిరి సాగర్ దక్కించుకోగా రెండవ లడ్డూను రూ. 1,08,000 వేలకు దయాకర్ సాగర్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డూను వారి కి అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆకట్టుకున్న పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటకం

### కళాకారులను సత్కరించిన గణేష్ దేవాలయం ఆలయ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో శ్రీ చోడేశ్వర నాట్య మండలి వారు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో పాండవోద్యగము నుండి మయసభ - శయన దృశ్యం పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించి భక్తులను అలరించారు. మయసభ నాటకంలోదుర్యోదనుడుగా ఎన్. రామారావు అద్భుతంగా నటించి మెప్పించారు. శయన దృశ్యం ప్రదర్శనలో శ్రీకృష్ణుడుగా మన్నె సర్వేశ్వర్‌రావు, బి నారాయణ స్వామి అర్జునుడుగా, దుర్యోదనుడుగా ఎన్ రామారావులు నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. శ్రీ కృష్ణుడు రాయభారం నాటకం నుండి సోలో పద్యాలను మల్లాది వెంకటరమణ అధ్భుతంగా ఆలాపన చేసి ప్రేక్షక దేవుళ్లను ఆనంద పరిచారు. అనంతరం ఆలయ పాలక సిబ్బంది ఇఓ రామకృష్ణ కళాకారులను ఘనంగా సత్కరించారు. నాటక ప్రదర్శనకు యం. రామ్మోహన్ సహకారం అందించగా, ఎన్. భాస్కర్‌రావు సంగీతం, సురభి కళ్యాణి మేకప్‌మెన్‌గా వ్యవహరించిన ఈ నాటక ప్రదర్శనకు సహకారం సీనియర్ రంగస్థల నటుడు మల్లాది వెంకటరమణ అందించారు.



## గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో

# మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (%xూదీ%)లో శుక్రవారం మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను అయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించి నట్లు వివరించారు. రాష్ట్ర విద్యార్థు లకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలి పారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్ బీలో 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకుని బయటకు వెళ్ళగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని... రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్‌బీలో 5 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.ఈ కార్యక్రమంలో మోతిలాల్ ఓస్వాల్ డీన్ మదన్ పిల్లుట్ల, ప్రభాత్ సిన్హా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోరబండలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్ ఎస్ఆర్టీ నగర్‌లో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కార్పొరేటర్ బోరబండ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానాతో పాటు చర్లపల్లి డివిజన్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీ అధ్యక్షులు హదాయత్ ఖాన్, ఖయ్యూమ్, చెట్టి దేవేందర్, బాలరాజ్‌గౌడ్, జావీద్, అమర్, బత్వ, ఫసి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 5బి బ్లాక్,7బి బ్లాక్, 8సి 20సి స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని ఇతర నాయకులను సదరు వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతికి సమైక్యతకు నవరాత్రి ఉత్సవాలు అని అన్నారు. అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని శ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, పర్వతాలు యాదవ్, గంగుల రాజిరెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, మల్లేశ్ యాదవ్, డాకురి అక్కిరెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, శరత్ రెడ్డి, యాదగిరి వడ్డెర, అరుణ గుప్త, రాజు గుప్త, సంతోష్ గుప్త, సాంబశివుడు, బి వి కే శ్రీకాంత్, శేఖర్ రెడ్డి, సాయి, ఎల్లా రెడ్డి, సత్యనారాయణ, నర్సింహులు, పాండు, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, దేవయ్య, రవీందర్ రెడ్డి, రాజు, ప్రభావతి, పద్మ నాయకులు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# పీజే జ్యువెలర్స్ దినదినాభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా పీజే జ్యువెలర్స్ దినదినాభివృద్ధి చెందాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం కొంపల్లి జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన పీజే జ్యువెలర్స్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక డిజైన్లతో అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా పీజే జ్యువెలర్స్ మంచి పేరు సంపాదిం చాలని, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ రెడ్డి, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, డప్పు కిరణ్, నాయకులు, శ్యామ్, యాదగిరి, నిర్వాహకులు పద్మజ, పవన్ కుమార్, స్వప్న, నవీన్ కుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయస్థానం తీర్పును గౌరవించరా?

### కబ్జాదారులుగా చిత్రీకరించడం అన్యాయం?

### - మారుతీ నగర్ కాలనీ అసోసియేషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: న్యాయస్థానం తీర్పు అందించిన గౌరవించకుండా తాము ప్రభుత్వ ఉద్యోగ పదవి విరమణ అనంతరం కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేశారంటూ, కబ్జాదారులతో పోల్చడం సమంజసం కాదని న్యాయస్థానం తీర్పు ప్రకటించిన ప్రభుత్వ రంగ సంస్థలైన హైడ్రా,పోలీసు పహారా మధ్య తవ్వకాలు చేపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మారుతి నగర్ కాలనీ అసోసియేషన్ సెట్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత న్యాయస్థానం తీర్పు మేరకు గుట్టల బేగంపేట్ సర్వే నబర్ 12,13 లోని సుమారు 15 ఎకరాల పై చిలుకు స్థలంలో 83 ప్లాట్లు కొనుగోలు చేసిన తమ భూమి అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు నిర్మాణ అనుమతులు కూడా పొందిందని అన్నారు. 2003లో కొనుగోలు చేసిన ఈ భూమిలో అందరూ పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగాలే ఉన్నారని తమ వయసు పైబడి అనేక రకాల మానసిక శారీరక వ్యాధులతో బాధపడుతున్న తమను మరింత ఇబ్బందులకు గురిచేస్తూ, ఈ ప్లాట్ లలో తవ్వకాలు చేపట్టొద్దని కోర్టు తీర్పు ఉందని వస్తే తమను అక్రమంగా అరెస్టు చేసి కనీసం ఎఫ్ఐఆర్ కూడా బుక్ చేయకుండా సాయంత్రం వరకు కూర్చోబెట్టి రెండు మూడు రోజులుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు చేయకుండా తక్షణం ప్రభుత్వ రంగ సంస్థలైన హైడ్రా పోలీసు బలగాలు వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇదేమిటని కోర్టు తీర్పు పత్రాలు చూపిస్తే తమకు కోర్టు ద్వారానే పత్రాలు వస్తేనే తాము ఇక్కడి నుంచి వెళ్తామని మీరెవరు ఈ ప్రాంతంలోకి రావద్దని అక్రమంగా అరెస్టులు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ సాంబశివరావు, రాజేంద్రప్రసాద్, నవీన్, భవాని, సదానందం, కుదూస్ లు పాల్గొన్నారు.



డాక్టర్స్ కాలనీ, శ్రీ శివ సూర్య రామాలయం ప్రాంగణములో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయక లడ్డు వేలం పాట లో లడ్డుని ?64,000/- వశం చేసుకున్న వన్నాడీ సునీతా శ్రీనివాస్ దంపతులు. వారిని వర్కింగ్ ప్రెసిడెంట్ జిగిని రామమూర్తి, కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, రామాచార్యులు ఆలయ సాంప్రదాయాలతో సత్కరించారు.....

**కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్...**



# అన్ని మతస్థుల పండుగల్లో–ఊరేగింపుల్లో డి.జె..లను కచ్చితంగా నిషేధించవల్సిందే–సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః డి.జె.ల సంస్కృతివల్ల దేశమంతటా శబ్ద కాలుష్యం పెచ్చరిల్లిపోయి, గుండె,బి.పి.,షుగర్,ఇతర సమస్యలతో బాధపడుతున్న వారి ఆరోగ్యంమీద తీవ్ర ప్రభావం ఏర్పడి,చివరికి వారి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకుంటుందని, ఏట్టి పరిస్థితుల్లోను పండుగ ఉత్సవాల్లో,బరాత్‌లు,ఇతర రాజకీయ నాయకుల ఊరేగింపుల్లో ఏమాత్రం డి.జె.లను వినియోగించకుండా చూడవల్సిన బాధ్యత స్థానిక పోలీసులదేనని,ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వహించిన,సంబంధిత పోలీసు అధికారులమీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి సుప్రీంకోర్టు,హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారు. బుధవారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూప రాణి మాట్లాడుతూ డి.జె.ల సంస్కృతివల్ల యువత ఆసభ్యంగా వ్యవహరిస్తున్నారని,భారతీయ సంస్కృతిని పూర్తిగా కాలదన్నుతున్నారని,వినాయక మండపాలవద్ద,నిమజ్జనం ఊరేగింపులో, దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో భారీ వాహనాలమీద విచ్చలవిడిగా ఆసభ్యకరంగా నృత్యాలు చేయడ,రోడ్లమీదినుంచి వాహనాలమీద వెళ్ళేవారిమీద, నడిచివెళ్ళె మహిళలమీద,యువతులమీద పూలు చల్లడం,వారిపట్ల బూతు పదాలను ఉపయోగించడం జరుగుతుందని, ఇది ఎంతో సిగ్గుచేటన్నారు. ప్రతి ఏటా బోనాల,వినాయక,దుర్గామాత ఊరేగింపులో మహిళలపట్ల అసభ్యకరంగా వ్యవహారించడం,వారిమీద బూతుపదాలను ఉపయోగించిన పోకిరీలకు షీ టీమ్ మహిళా పోలీసులు తగిన గుణపాఠం నేర్పుతున్న,తిరిగి తమ వక్ర బుద్ధిని ఏమాత్రం మార్చుకోవడంలేదని ఆమె విమర్శించారు. డి.జె.లవల్ల భక్తి పెరగదని,ఉన్న భక్తినికూడా కొల్పోతారని,దేవుడి విగ్రహాలను ఉంచి,విచ్చలవిడిగా అధిక శబ్దంతో డి.జె.లను పెట్టి చిందులు వేయడం భారతీయ,హిందూ సంస్కృతి కాదని,ఇది ముమ్మాటికి హైందవ సంస్కృతిని భ్రష్టుపట్టించడానికేనని,డి.జె.లను సమర్ధించేవారిమీద పోలీసులు కఠిన చర్యలు తీసుకోవల్సిందేనని ఆమె గట్టీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డి.జె. శబ్దంవల్ల ఏలాంటి ఆరోగ్య సమస్యలు రావని చెప్పడం మూర్ఖత్వమని,అయినా డి.జె.లు ఉంటేనే భక్తి వస్తదా....ఎందరో స్వామిజీలు,మహారాజ్‌లు తమ ధార్మిక ప్రవచనాలన్ని కేవలం తక్కువ శబ్దంలోనే భక్తులకు ప్రవచనాలను వినిపిస్తారని,మీరందరు వారికంటే గొప్పవారా!.....డి.జె.లు ముమ్మాటికి రోగుల ఆరోగ్యాన్ని మరింత హరించివేస్తాయని,దయచేసి,మానవత్వంతో మతాలకు అతీతంగా అన్ని మతస్థులందరు డి.జె.ల అధిక శబ్దాలకు స్వస్తి పలికి,మామూలు శబ్దంతో భజన,భక్తి గీతాలు పాడి,దేవుడికి భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం ప్రక్రియను చేపట్టాలని, డి.జె. సంస్కృతి ముమ్మాటికి విదేశీ సంస్కృతి అని,ఇప్పటికైన డి.జె.ల మత్తునుంచి యువత మేల్కొని,భారతీయ భజనకు అండగా నిలిచి,భారతీయ సంస్కృతిని కాపాడవల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె నొక్కిచెప్పారు.

## నాంపల్లి నియోజకవర్గంలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి జి. కావ్యరెడ్డి

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి జి. కావ్యరెడ్డి గురువారం రాత్రి నాంపల్లి బి.జె.పి. కన్వీనర్ కె.పవన్‌కుమార్‌తోకల్సి నియోజకవర్గంలోని పలు మండపాలను సందర్శించి,వినాయక విగ్రహాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపా నిర్వాహకులు ప్రత్యేకంగా కావ్యరెడ్డిని,బి.జె.పి. నేతలనుకూడ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నేతలు కె. పవన్‌కుమార్, వి. భుజేందర్,రజినీ, బాబూరావు,రాజేష్ జగన్నాథ్ రాజు ,అవులమధు,రాజు,ఎం .శ్రీధర్,రోహన్, సాయికృష్ణ,చందులాల్,మోతు, సత్యనారాయణ, శారదా యాదవ్,జీత్ సింగ్,భాను,విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## బాబన్న యూత్ అసోసియేషన్ గణనాధుని వద్ద సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు

### సంజయ్‌కుమార్‌ను సత్కరించిన బక్కి బాబుగౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో బాబన్న యువసేన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బక్కి బాబుగౌడ్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. నిష్టతో, భక్తి శ్రద్దలతో నవరాత్రులు పూజలదుకున్న గణనాదుడి నిమజ్జనం కార్యక్రమం కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని ఈ సందర్బంగా సంజయ్‌కుమార్ నిర్వాకులకు సూచించారు.

## సాగర్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ గణనాధుడికి కల్పన అవంచ మురళి దంపతుల ప్రత్యేక పూజ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీలో సాగర్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ కోశాధికారి కల్పన అవంచ మురళి చారి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం వారి కుటుంబం, కాలనీ వాసులు బిక్షం చారి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు కౌలె అభిషేక్, జనరల్ సెక్రటరీ కె.కిరణ్‌చారి, ట్రెజరర్ కౌలె అమరేస్, ఉపాధ్యక్షుడు గ్యార్ల అనిల్‌రాజ్, జాయింట్ సెక్రటరీ కడారి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసని సంతోష్‌రెడ్డి, జి. సాయి రాహుల్, దొంతం శ్రీనాద్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు బైకాని జగన్, వంశిత్, ఫణీంద్రనీలం, కరుణాకర్, అభిషేక్, అన్విష్వి, వినయ్‌కుమార్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు



## 3 లక్షల 11,116/ రూపాయలు పలికిన రాక్ టౌన్ కాలనీ గణనాధుడి లడ్డూ ప్రసాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి రాక్‌టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడి మండపం వద్ద శుక్రవారం లడ్డూ వేలం పాట పోటాపోటీగా జరిగింది. ఈ వేలం పాటలో కాలనీలోని రాక్‌టౌన్ రాజమహల్ అపార్ట్‌మెంట్ కు చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్.పి గుంటిపల్లి మదుసూదన్‌రావు వారి సతీమణి సత్యవతి, కుమారులు అఖిల్‌సాయి, రాహుల్ సాయి కుటుంబం 3,11,116/ రూపాయలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఉత్సవ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాక్‌టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, రాక్‌టౌన్ రాజ్‌మహల్ అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నేడు గణేష్ టెంపుల్ చౌరస్తాలో మహ ప్రసాద వితరణ కార్యక్రమం

### సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాలు

### నిమజ్జనం కార్యక్రమం వీక్షిస్తు ప్రసాద కిట్లను స్వీకరించండి

### ఆర్య వైశ్య సంఘం వనస్థలిపురం అద్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగణేష్ నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా వనస్థలిపురం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేష్ టెంపుల్ చౌరస్తా వద్ద శనివారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘం వనస్థలిపురం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్, నంబూరి శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్, భాస్కర్, సాయి మోహన్, శ్రీరంగం శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా సంగీత కచేరి, జానపద గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షిస్తు మహా ప్రసాదం కిట్లను స్వీకరించాలని వారు కోరారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### ఎంపి ఈటెలను కలిసి వినతి పత్రం అందజేసిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి, కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ –1, చైతన్యనగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాలనీల వాసులు కోరారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు కాలనీలలో సంక్షేమ సంఘం భవనాలు, సిసి కెమెరాల ఏర్పాటుకు తమ సహకారం అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఫేస్ –1 అధ్యక్షులు కృష్ణారెడ్డి, చైతన్యనగర్ కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ అద్యక్షులు భూపాల్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, పోచమ్మగుడి చైర్మన్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి, యాదయ్య, ట్రెజరర్ చంద్రశేఖర్‌రెడ్డి, అడ్వైజర్ మాధవరం అంజల్‌రావు, సభ్యులు జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కాలనీ గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



వినాయక నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీ లో టీం 007 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గణేష్ నగర్ లో సోమేశ్వర్రావు ఆధ్వర్యంలో కేటీఆర్ కాలనీ లో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# గీతం హైదరాబాద్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## ఉత్తమ అధ్యాపకుడు, సిబ్బందికి అవార్డుల ప్రదానం, నగదు పురస్కారాలు అందజేత



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: యువ మనస్సులను రూపొందించడంలో విద్యావేత్తలు, మార్గదర్శకుల అమూల్యమైన పాత్రను గౌరవించ డానికి, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా భారతదేశంలోని అత్యంత విశిష్ట పండితులలో ఒకరు, దేశ రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుని, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో భాగంగా, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఉత్తమ సహాయ సిబ్బంది అవార్డులను ప్రదానం చేయడం ద్వారా గీతం అత్యుత్తమ కృషిని గుర్తించింది. ఉత్తమ ఉపాధ్యాయుడికి రూ. 60 వేలు, ఉత్తమ సహాయ సిబ్బంది (ఇన్-హౌస్, అవుట్ సోర్స్) ఒక్కొక్కరికి రూ. 40 వేల నగదు పురస్కారాలను అందజేశారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయశేఖర్ జాలిపర్తి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుబీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ కె. సత్యనారాయణతో పాటు ఆతిథ్య విభాగం (ఆహార తయారీ) సూపర్ వైజర్ అమర్జిత్ కుమార్ కు ఉత్తమ సహాయ సిబ్బంది అవార్డులను ఇచ్చి సత్కరించారు. ఈ అవార్డులను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అందజేశారు. అవార్డు గ్రహీతల అంకితభావం, నిబద్ధత, సంస్థకు వారందించిన అమూల్యమైన సేవలను ప్రశంసించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి గీతం యొక్క విద్యా నైపుణ్యానికి వెన్నెముకగా నిలుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. కళాకృతి బృందం శాస్త్రీయ నృత్యాలు, జుగల్ బంది, లలిత సంగీతం అధ్యాపకులు, సిబ్బంది ప్రశంసలు అందుకుంది. చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఆతిథ్య విభాగం, స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 4,20,116 పలికిన ఈటీం గణేష్ లడ్డూ

## లడ్డూను దక్కించుకున్న చిట్టేటి చంద్రయ్య, వైదాని కృష్ణారెడ్డి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఈ టీం గణేష్ ఉత్సవ కమిటీ మరియు వివేకానంద నగర్ సంక్షేమ సంఘం నిర్వహించిన గణేష్ నవరాత్రుల మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, సుమారు 8 వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని తెలిపారు. తదుపరి ఈ టీం ఉత్సవ కమిటీ మహిళలచే కోలాటం కార్యక్రమాలు పలు సంస్కృతి కార్యక్రమాలు చేయడం జరిగింది. తదుపరి లడ్డూలు వేలంపాట నిర్వహించారు. లడ్డూలను ఈ టీం సభ్యులు రు. 4,20,116 రూపాయలకు చిట్టేటి చంద్రయ్య, వైదాని కృష్ణారెడ్డి లడ్డూలను కైవాసం చేసుకున్నారు. తదుపరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పరిచిన లక్ష్మీ గణపతి లడ్డూను 1,25,116 రూపాయలకు తునికి పాటి లక్ష్మణాచారి కైవసం చేసుకున్నారు. తదుపరి సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం మహాగణపతిని నిమజ్జనం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పరిచిన ప్రత్యేక కొలనులో నిజమజ్జనం జరిపించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, ఈ టీం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాసరావు, బండారు ప్రసన్నాంజనేయులు, తుంగం రామారావు, తునికిపాటి లక్ష్మణాచారి, దీవి ప్రభాకర్, సనపల కృష్ణమూర్తి, బండారి ప్రసాదరావు, అనుపోజు గాంధీ, పి.సూరిబాబు ఈ టీం మహిళలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# దంతాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు మాయం : ముత్యం వెంకన్న గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, దంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ అన్నారు. భాగ్యనగర్ కాలనీలో ఇటీవల ప్రారంభమైన వీ రూట్ డెంటల్ క్లినిక్ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ నోటి పరిశుభ్రతను పట్టించుకోకపోవడంతో పొట్ట, ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని ఆయన అన్నారు. నోరు బాగుంటే జబ్బులు దూరమవుతాయని పేర్కొన్నారు. దంత సమస్యలతో క్లినిక్ కు వచ్చే ప్రతి ఒక్కరికి సరసమైన ధరలకు చికిత్సలు నిర్వహించాలని క్లినిక్ నిర్వాహకురాలు స్రవంతికి తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యనిర్వక అధ్యక్షుడు బ్రహ్మేంద్రరావు, విష్ణుమూర్తి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పులి మోహన్, కృష్ణ, నామాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

## 56 వేల రూపాయలు పలికిన స్వామి వారి లడ్డూ ప్రసాదం

## భక్తులకు, కాలనీల వాసులకు చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ కృతజ్ఞతలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ప్రత్యేక హోమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్వాలను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులలకు ఆలయ కమిటి చైర్మన్, ఉత్సవ నిర్వాహకులు ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. నవరాత్రులు విశేష పూజలందుకున్న స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని పంపాటి రాజేంద్రరావు అనితారాజ్ దంపతులు 56 వేల రూపాయలకు దక్కించుకున్నారు. దంపతులను శాలువాలతో సత్కరించిన ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ వారికి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



## కేర్ హాస్పిటల్స్‌లో ఆనందంగా ఐక్యతతో ఓనం వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కేర్ హాస్పిటల్స్ నెట్‌వర్క్ అంతటా ఓనం పండుగను రంగురంగుల పూలపందిరాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,స ంప్రదాయ విందులతో ఉత్సాహం గా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వైద్యులు, నర్సులు, సిబ్బంది, రోగులు కలిసి పాల్గొని ఐక్యత, ఆనందం,సాంస్కృతిక సౌహార్దతను ప్రతిబింబించారు.

## టీచర్స్ డే



స్ప్రింగ్ డేల్స్ స్కూల్లో టీచర్స్ డే నిర్వహించారు. పి.భార్గవి పదో క్లాస్ విద్యార్థిని టీచరమ్మగా సందడి చేసింది: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## గాయత్రినగర్‌లో ప్రతిష్టించిన వినాయక మండపాన్ని సందర్శించిన నగర పోలీసు ఉన్నతాధికారులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నవరాత్రి ముగింపును పురస్కరించుకుని గుడిమల్కాపూర్ మార్కెట్ చౌరస్తా గాయత్రినగర్‌లో ప్రతిష్టించిన సింధూర్ వినాయకుడి మండపాన్ని నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస్,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి.జి. చంద్రమోహన్,డివిజన్ ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్లు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాశాకరులకు బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.



గణపతి నవరాత్రులలో భాగంగా చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 లో శ్రీ రుద్ర హనుమాన్ ఉత్సవ కమిటీ నెలకొల్పిన మండపంలో నిర్వాహకులు భావేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, ఏమ్మా భాష, కిషోర్ బాయ్, సాయి ,మద్ది చైతన్య రెడ్డి లు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. .....
**కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్....**

# సన్మార్గంలో నడిచే ప్రతివారికి ఉపాధ్యాయుడే ఆదర్శ గురువు

## ఉపాధ్యాయ దినోత్సవంలో ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఒక విద్యార్థి, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక ఉపాధ్యాయుడు ప్రపంచాన్ని మార్చగలరనేది సామెత, ప్రపంచంలోని కోట్లాది మంది ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లతో పాటుగా అపారమైన మేధస్సుతో విశ్వాంతరాలను శోధిస్తూ రేపటితరానికి మార్గాలను అన్వేషిస్తున్న మార్గదర్శులు అందరూ కూడా ఒక ఉపాధ్యాయుడి బోధనలవల్లనే సాధ్యమయిందన్న విషయాన్ని మరువరాదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు, చదువు విజ్ఞానాన్ని ఇస్తుంది. వినయాన్ని, వివేకాన్ని అందిస్తుంది. విధేయతను నేర్పిస్తుంది. సంఘంలో మనిషి ఆత్మ విశ్వాసంతో బతికే విధానాన్ని అలవాటుచేస్తుంది. ఇన్ని రకాల సన్మార్గాలను బోధించిన ఉపాధ్యాయుడుడిని ఎల్లకాలం గుర్తుంచుకుంటేనే ఆ ఉపాధ్యాయుడికి మనం ఇచ్చిన నిజమైన గౌరవమన్నారు రామేశ్వర రావు.,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 1962 లో మొదలైన ఉపాధ్యాయ దినోత్సవాలు దేశంలోని ప్రతి పాఠశాలలో కోట్లాది మంది విద్యార్థులు మధ్య నిర్వహించుకోవడమే కాదు.. రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం లాంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్కి గురించి మాట్లాడుతూ దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ఇన్ సర్వీస్ అభ్యర్థులకు మారుతున్న విజ్ఞానానికి అనుగుణంగా పవర్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ, క్లయిమేట్ చేంజ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర పన్నెండు విభాగాల్లో గత నలభై ఏళ్లుగా లక్షలాది మందికి మేధావులైన ఫ్యాకల్టీ లతో శిక్షణ ఇస్తున్నామని, సుశిక్షకులైన ఉపాధ్యాయ బృందంతో ఎస్కీ లో ఇస్తున్న శిక్షణ కూడా దేశసేవలో భాగమని అయన అన్నారు.

కార్యక్రమ ప్రారంభంలో కాలేజ్ డిప్యూటీ చీఫ్ డాక్టర్ పి రాజారావు మాట్లాడుతూ 2025 ఉపాధ్యాయ దినోత్సవం మెసేజ్ ఎంపవరింగ్ ఎడ్యుకేటర్స్ ఫర్ ఎ ప్రోగ్రెసివ్ ఫ్యూచర్ ..అంటే 'ప్రగతిశీల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులను శక్తివంతం చేయడంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు అమరనాథ్, రామ కిశోర్, సాయి కిశోర్, డాక్టర్ విద్యాసాగర్, వెంకటరెడ్డి లు ఉపాధ్యాయులతో తాము నేర్చుకున్న మంచిని చెప్పారు. విద్యాసాగర్ మాట్లాడుతూ... చంద్రుడిపై కాలుమోపిన ముగ్గురిలో మైఖేల్ కాలిన్స్ తన 93 వ ఏట స్పేస్ గురించిన పాఠాలు బోధిస్తుండటం తాను ఫ్లోరిడా సందర్శనలో చూశానన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఇంజనీర్ కొండలరావు, రాజశేఖర రెడ్డి, జె.ఎన్ టి.యూ ప్రొఫెసర్ గిరిధర్ లకు డైరెక్టర్ శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అన్ని విభాగాల హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్, ఫ్యాకల్టీలు, కాలేజీ సిబ్బంది స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాడిసన్ మీడియా సంస్థ తన డిజిటల్ విభాగాన్ని మరింత బలోపేతం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మాడిసన్ మీడియా సంస్థ తన డిజిటల్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మరో కీలక అడుగు వేసింది. 2017లో 51 శాతం వాటాను కొనుగోలు చేసిన హైవ్‌మైండ్స్‌ను ఇప్పుడు పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు మాడిసన్ అధికారికంగా ప్రకటించింది. హైవ్‌మైండ్స్‌లో గత ఐదేళ్లుగా వ్యూహాత్మక విభాగాన్ని నడిపిస్తూ వృద్ధికి కీలకంగా తోడ్పడిన దీప్తి భదౌరియా సంస్థ కొత్త సీఈఓగా నియమితులయ్యారు. వ్యవస్థాపకురాలు జ్యోతిర్మయి జెటీ ఇకపై సలహాదారుగా కొనసాగనున్నారు. దీప్తి నేరుగా మాడిసన్ మీడియా కొత్త గ్రూప్ సీఈఓ అజిత్ వర్గీస్‌కి నివేదించనున్నారు.2017 నుంచి మాడిసన్ మద్దతుతో హైవ్‌మైండ్స్ 12 రెట్లు ఆదాయాన్ని పెంచి, వందకు పైగా క్లయింట్లతో బలమైన స్థానం సంపాదించింది. ఈ కామర్స్, డిజిటల్ మార్కెటింగ్ రంగంలో మూడు సీజన్ల ఈ%-%కామర్స్ కాన్క్లేవ్ నిర్వహించి, అధునాతన మార్‌టెక్ సామర్థ్యాలు, డిజిటల్ ప్రచార పద్ధతుల్లో కొత్త పుంతలు తొక్కింది.వ్యవస్థాపకురాలు జ్యోతిర్మయి జెటీ మాట్లాడుతూ "ప్రారంభం నుంచి హైవ్‌మైండ్స్‌ను ఒక స్టార్టప్ నుంచి డిజిటల్ మార్కెటింగ్ శక్తివంతమైన సంస్థగా తీర్చిదిద్దటం నాకు గర్వకారణం. దీప్తి మా సంస్థ ఆత్మను బాగా అర్థం చేసుకున్న నాయకురాలు. ఆమె నాయకత్వంలో హైవ్‌మైండ్స్ విజయాలు మరింతగా విస్తరిస్తాయి" అన్నారు. కొత్త సీఈఓ దీప్తి భదౌరియా మాట్లాడుతూ "జ్యోతిర్మయి చూపిన దూరదృష్టి హైవ్‌మైండ్స్‌ను ఎప్పటికప్పుడు కొత్త మైలురాళ్ల దిశగా నడిపింది. క్లయింట్లకు మరింత విలువనిచ్చేలా, వినూత్నతను పెంపొందించేలా ముందుకు తీసుకెళ్లడం నా లక్ష్యం" అని పేర్కొన్నారు. మాడిసన్ మీడియా గ్రూప్ సీఈఓ అజిత్ వర్గీస్ మాట్లాడుతూ "2017లో భాగస్వామ్యం నుంచి ఇప్పటి వరకు హైవ్‌మైండ్స్ పది రెట్లకుపైగా అభివృద్ధి సాధించింది. ఇప్పుడు పూర్తిస్థాయి అధిగ్రహణంతో బ్రాండ్ బిల్డింగ్ పర్ఫార్మెన్స్ మార్కెటింగ్ మధ్య అంతరాన్ని తొలగించి, క్లయింట్లకు సమగ్ర పరిష్కారాలను అందించగలుగుతున్నాం" అన్నారు. మాడిసన్ వరల్డ్ ఛైర్మన్ శామ్ బాల్సారా మాట్లాడుతూ "హైవ్‌మైండ్స్ గత ఎనిమిదేళ్లలో సాధించిన విజయాలు అద్భుతం. రాబోయే కాలంలో మరింత శక్తివంతమైన స్థాయికి ఎదుగుతుందని నమ్మకం ఉంది" అన్నారు.ప్రస్తుతం హైవ్‌మైండ్స్ బిగ్ బాస్కెట్, టైటాన్, టాటా న్యూ, యూరేకా ఫోర్బ్స్, బోట్ వంటి వందకు పైగా ప్రముఖ కంపెనీలతో పనిచేస్తోంది. గత రెండేళ్లలో 50కుపైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులను కూడా గెలుచుకుంది. మరోవైపు, మాడిసన్ వరల్డ్ తన 11 విభాగాల ద్వారా 500కు పైగా క్లయింట్లకు సేవలందిస్తోంది.

## ఉత్తమ గురువులకు అవార్డుల ప్రధానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో రామాలయం ఫౌండేషన్ ఢిల్లీ, మాతృదేవోభవ సత్సంగ్ సంస్థల ఆధ్వర్యంలో ఉత్తమ టీచర్లకు అవార్డులను ప్రధానం చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు పాల్గొని అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్ రెడ్డి సంధానకర్తగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. సమాజంలో టీచర్ల తోనే మార్పు జరుగుతుందన్నారు. దేవుడి తర్వాత స్థానం టీచర్దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, మీనాక్షి పద్మనాభం ,వికె రెడ్డి, నంబూరి విజయ శ్రీ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రూ.1.30లక్షలకు లడ్డూ దక్కించుకున్న న్యాయవాది



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎస్ఆర్ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేశ్ మండపం వద్ద లడ్డూ వేలంపాట ఉత్సాహంగా జరిగింది.ఈ వేలంపాటలో పలువురు భక్తులు భక్తితో పాల్గొన్నారు.స్వామివారి లడ్డూను దక్కించుకునేందుకు పోటీపడ్డారు.వేలంపేట రూ.1,30,116లకు న్యాయవాది గుంపుల శ్రీకాంత్ లడ్డూ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వామివారి లడ్డూ దక్కించుకుంటే ఏడాదంతా ఎటువంటి విఘ్నాలు లేకుండా సాగుతుందని నమ్ముతామన్నారు.తనకు లడ్డూ దక్కించుకునే భాగ్యం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రజలందరిపై గణనాథుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.నిర్వాహకులు మాట్లాడుతూ గతేడాది రూ.55వేలు లడ్డూ ధర పలికిందన్నారు.ఈ ఏడాది రెండింతలు పలకడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం శ్రీకాంత్ యాదవ్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు చాప కోటేశ్వర రావు,గోలి రాజేందర్ రెడ్డి,అశ్విన్ కలవాల,సివి రావు తదితరులున్నారు.

## డోరేమాన్ పుట్టినరోజు వేడుకలతో డిస్నీ ఛానెల్ వారోత్సవం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రసిద్ధ కార్టూన్ పాత్ర డోరేమాన్ పుట్టినరోజును పురస్కరించుకుని డిస్నీ ఛానెల్ ఇండియా, తన ఛానెల్‌తో పాటు సోషల్ మీడియా వేదికలపై వారం రోజుల ప్రత్యేక వేడుకలను ప్రారంభించింది. సెప్టెంబర్ 1 నుంచి మొదలైన ఈ ఉత్సవాలు, అభిమానులకు మరపురాని అనుభూతిని కలిగించేలా ప్రత్యేక ప్రోగ్రామ్‌లు, డిజిటల్ కార్యకలాపాలు, అభిమానులకు అంకితమైన ప్రత్యేక కార్యక్రమాలతో అలరిస్తున్నాయి. డోరేమాన్ తన సమస్యల పరిష్కార స్వభావం, భవిష్యత్ గాడ్జెట్లు, నోబితాతోని హృదయపూర్వక అనుబంధం వంటివి కారణంగా భారతీయ చిన్నారుల ప్రియమైన పాత్రగా నిలిచింది. ఈ సందర్భంగా డిస్నీ ఛానెల్ ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు డోరేమాన్ ప్రత్యేక చిత్రాలను ప్రసారం చేస్తోంది. స్క్రీన్‌ను పండుగ వాతావరణంలో మార్చేస్తూ, అభిమానులు తమ శుభాకాంక్షలు, సందేశాలు పంపే అవకాశం కూడా కల్పించింది. అదృష్టవంతులైన అభిమానులకు ఛానెల్‌లో తమ సందేశాలు కనబడే ప్రత్యేక అవకాశం లభించనుంది. ఇక సోషల్ మీడియా వేదికలపై డోరేమాన్ యొక్క హృద్యమైన, వినోదాత్మక క్షణాలను గుర్తు చేసే ఇన్‌ఫ్లూయెన్సర్ యాక్టివేషన్లు, ప్రత్యేక వీడియో సంకలనాలు అందించబడుతున్నాయి. అంతేకాదు, ది టీల్ బేకింగ్ కంపెనీ సహకారంతో అభిమానులు డోరేమాన్ ఇష్టమైన డోరా కేక్‌లను, ఆరోగ్యకరమైన విందులను ఆస్వాదించే అవకాశాన్ని పొందుతున్నారు. వేడుకల్లో పాల్గొన్న అభిమానులకు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయబడుతున్నాయి. ఆన్ ఎయిర్ స్పెషల్స్, డిజిటల్ ఎంగేజ్‌మెంట్, ఇన్‌ఫ్లూయెన్సర్ సహకారాల అద్భుత సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ వారోత్సవాలు, చిన్నారులకే కాకుండా అన్ని వయసుల అభిమానులకు ఆనందం, ఉత్సాహం, మరపురాని నీలి మాయాజాలాన్ని పంచనున్నాయి.

**డిస్నీ ఛానెల్ గురించి:** భారతదేశంలో 6 12 ఏళ్ల పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన డిస్నీ ఛానెల్ స్థానిక రుచితో కూడిన స్వదేశీ యానిమేషన్ సిరీస్‌లు, అంతర్జాతీయ ప్రదర్శనలను సమన్వయం చేస్తూ ప్రసారం చేస్తోంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో అందుబాటులో ఉన్న ఈ ఛానెల్, పిల్లలకు వినోదాన్ని, తల్లిదండ్రులకు విశ్వాసాన్ని అందిస్తోంది.

## ఆనందోత్సాహాల మధ్య గణపతి నవరాత్రి ఉత్సవాలు

### -మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆనందోత్సాహాల మధ్య గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు.డివిజన్ పరిధిలో జరిగిన సిరి సిద్ధి వినాయక శోభాయాత్రలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమీర్ పేటలో మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.నిమజ్జన శోభాయాత్రలో కూడా భక్తి గీతాలకు,సంప్రదాయ మేళతాళాలకు ప్రాధాన్యం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మన సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలన్నారు.నేడు జరిగే నిమజ్జనోత్సవంలో ప్రజలంతా భక్తితో గణనాథునికి వీడ్కోలు పలకాలన్నారు.నిమజ్జనోత్సవాల్లో పిల్లలు,పెద్దలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్ధ వినాయక కమిటీ సభ్యులు కళ్యాణ్, మల్లికార్జున్,అరుణ్,కార్తీక్,సతీశ్,బిఆర్ఎస్ నాయకులు కూతురు నరసింహ,బలరాం, లక్ష్మి,భాష,నాగలక్ష్మి,దుర్గా,రాణి కౌర్ తదితరులున్నారు.

## మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి.డివిజనులోని బికె గూడలో స్థానిక ముస్లిం నాయకులు నిర్వహించిన వేడుకలకు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ముస్లింలకు శుభాకాంక్షలను తెలియజేశారు.మహ్మద్ ప్రవక్త దాతృత్వం, కరుణ ధార్మిక చింతన, సర్వ మానవాళి ఐకమత్యాన్ని అకాంక్షించారని పేర్కొన్నారు. మానవాళిని ధర్మమార్గంలో,సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రభోధించారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హిందు, ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉంటున్నారని అన్నారు.సమాజంలో పరమత సహనం ఉండాలి..పదిమంది కోసం బతకాలి..అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశాం

**: జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్**

**%-% మేయర్, కమిషనర్ తో కలిసి మంత్రి నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాదులో శనివారం జరగనున్న గణేష్ నిమజ్జనం ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం హుస్సేన్ సాగర్ క్రేన్ 4, 5 పాయింట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలతోపాటు అన్ని విభాగాలు వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు.గణేష్ ఉత్సవ సమితులతో సమన్వయం చేస్తూ రేపటి మహా నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 1.50 లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయ్యాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ సజావుగా నిమజ్జనం జరిగేలా ఒక బాహుబలి క్రేన్తో సహా మొత్తం 40 క్రేన్లు ఏర్పాటు చేశాం.గణేష్ ఉత్సవ సమితి తో సమన్వయం చేసుకుంటూఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా జరిగేలా చూస్తామన్నారు.అలాగే ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గం రోడ్ల మరమ్మత్తులు ఇప్పటికే పూర్తి చేశాం. ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాం," అని మంత్రి వెల్లడించారు.నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు నిమజ్జన కార్యక్రమాలు, శోభాయాత్ర ఆటంకాలు లేకుండా సాగేందుకు 30 వేల మంది పోలీసులు, షీటీమ్‌లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.లిప్రజలందరికీ ఆహ్వానంహుస్సేన్ సాగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండువగా జరిగే గణేష్ నిమజ్జన వేడుకలు తిలకించేందుకు రావాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఆహ్వానం పలికారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పట్టణాలు, పల్లెల్లో కూడా నిమజ్జనం సజావుగా జరిగేందుకు స్థానిక యంత్రాంగాలు కృషి చేయాలనీ మంత్రి అన్నారు. నగరంలో నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరిగేందుకు నిర్వహకులు, భక్తులు, ప్రజలు, సందర్శకులు యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.**మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ....** నగరంలో రేపటి మహా నిమజ్జనం వేడుకలు ఇన్సిడెంట్ ఫ్రీ గా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని చెప్పారు.నగర్ వ్యాప్తంగా నిమజ్జన పాయింట్ ల వద్ద 134 స్టాటిక్ క్రేన్ లు, 269 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు.పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు, విభాగాల సహకారంతో నిమజ్జనం సజావుగా జరిగేలా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.నిమజ్జన పాయింట్ల లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 200 స్విమ్మర్స్ ను అందుబాటులో ఉంచామని తెలిపారు. 15 వేల మంది శానిటేషన్ సిబ్బంది తో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా చేపడుతున్నామని,లేక్ లలో క్లీనింగ్ ను 24 ఐ 7 చేపడుతున్నట్లు తెలిపారు. రేపటి మహా నిమజ్జనంకు 50%-%60 వేల గణేష్ ప్రతిమలు తరలివస్తాయని అంచనా వేసి,ఆ దిశగా ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. నిమజ్జన కార్యక్రమం కు అన్ని విధాలుగా సర్వసన్నద్ధంగా ఉన్నట్లు మేయర్ తెలిపారు

## రూ.36 వేలకు లడ్డూ దక్కించుకున్న బోస్ గౌడ్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానంద నగర్ రోడ్ నెంబర్ 3లో ఏర్పాటు చేసిన మండపంలో గణనాధునికి పూజలు కన్నుల పండువగా జరిగాయి శుక్రవారం లడ్డూవేలం పాటలో రూ. 36 వేలకు గినికుంట్ల బోస్‌గౌడ్ లడ్డూను కైవసం చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నరసింగ్‌రావు గౌడ్, లక్ష్మిగౌడ్, సౌందర్యగౌడ్, అనికగౌడ్, రెస్మా పాల్గొన్నారు.

## అమరావతి విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సీతాఫలమండి కూడలిలోని అమరావతి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ వట్టిపల్లి కోటేశ్వర్ రెడ్డి విగ్రహానికి పూర్వ విద్యార్థులు, ఇప్పటి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యా సంస్థల నిర్వాహకులు పూలమాలతో ఘనంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సార్ చెప్పిన విషయాలను గుర్తుచేసుకున్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం

**మాజీ భాజపా జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషస్త్రకం చేసారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ లను 5 శాతం మరియు 18 శాతానికి తగ్గించడంతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గుతాయని, అలాగే ఆర్థిక సంస్కరణలకు వెసులుబాటు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకారం రమేష్, చోటా ప్రభువు, శ్రీనివాస్, సంపత్, ఇంద్రన్న, దేవుడు కుమార్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విటీమ్ గాణనాధుని నిమజ్జనోత్సవం

**రూ. 1,50,116 దక్కించుకున్న రమేష్ ఆచారి**





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ వి టీమ్ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ప్రతిష్టించిన గణనాధునికి పూజలు కన్నుల పండువగా జరుగుతున్నాయని వి.టీమ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విటీమ్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. నవరాత్రుల పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య శోభాయత్ర ఉత్సాహంగా సాగింది. శ్రీ వివేకానంద నగర్ కాలనీ పుర వీధుల గుండా కన్నుల పండువగా సాగిన గణేష్ శోభాయత్రలో వేలాది మంది ప్రజలు, మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా నృత్యాలు చేస్తూ వినాయకునికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంపాట హోరా హోరీగా సాగింది. తొమ్మిది రోజుల పాటు వందలాది మందితో విశేష పూజలు అందుకున్న వీటీమ్ వినాయకుని పవిత్రమైన లూడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు. మొదటి లడ్డూను రమేష్ ఆచారి రూ. 1లక్షా 50 వేల 116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డూను రాగోలు సత్యానారాయణ రూ. 62,116 రూపాయలకు, మూడవ లడ్డూను 50,116 రూపాయలకు బొంత రవికుమార్ దక్కించుకున్నారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలను దిగ్విజయం చేయడానికి కృషి చేసిన వీటీమ్ సభ్యులకు ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ పరిధిలోని కమలా నగర్ సంక్షేమ సంఘం భవనం వద్ద ఆయన పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులకు, బస్తీ వాసులకు ఇబ్బంది లేకుండా చెత్త సేకరణ రిక్షాలు పనిచేయాలని, చెత్త సేకరణ రిక్షాలు ప్రతి రోజు చెత్త సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు చెత్తను ఇష్టానుసారంగా పారబోయకుండా స్వచ్ఛ ఆటో రాగానే అందులోనే చెత్త వేసి తమ ఇండ్ల లాగే తమ చుట్టుపక్కల పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ జవాన్లు రామచందర్, రాజు, శానిటేషన్ సూపర్వైజర్లు నాగేశ్ యాదవ్, శ్రవణ్, రాజ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు సంఘీ అశోక్, కమలా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని దీవెనలు అందరికీ ఉండాలి : కావ్య కిషన్‌రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్‌లోని మధురానగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సతీమని కావ్య కిషన్ రెడ్డి పలు విగ్నేశ్వరుని మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, శైలేందర్, యాదమ్మ, రాజు యాదవ్, కొమురయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం వినాయక చవితి ఉత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ తాండాలో బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27 వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు భిక్షపతి నాయక్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, స్థానిక నాయకులు ప్రవీణ్ నాయక్, ప్రసాద్, యాదగిరి, విజయ్, మోహన్, నర్సింగ్, కుమార్, భాను, శంకర్, మహేందర్, వంశీ, జగదీష్, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో చేరిన గణనాథుడు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీలో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా భక్తుశ్రద్ధలతో పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి నీ, బ్యాండ్ మేళాలు ఆటపాటలతో స్వామివారి శోభాయాత్రతో గంగమ్మ ఒడికి చేర్చారు. శుక్రవారం శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట నిర్వహించారు. గణపయ్య లడ్డును వెంకటరావు రూ.91 వేలుకు దక్కించుకున్నారు. దాల్ నాయుడు స్వామివారి మనీహారాన్ని రూ.63 వేలుకు దక్కించుకోగా, షాలిని స్వామి వారి పూజ శాలువాను రూ.31 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. విగ్రహ దాత కె, సతీష్ కుమార్, అన్నదానం దాత టేకుల సుధాకర్ రెడ్డిలను ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, దామెర జగదీశ్వర్ గుప్తా, శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు ముక్క దేవేందర్ గుప్తా, గోవిందరావు, భవ్య సత్యనారాయణ, రాము యాదవ్, కృష్ణారావు, మల్లికార్జున్, మహేష్, జితయ్య, రమేష్, పితాని శ్రీనివాసరావు, మారుతి కుమార్, శ్రీశైలం, అశోక్, గణేష్, బంటి, భవ్య టీవీ ఎండి కే వివి, సత్యనారాయణ ఆధ్వర్యంలో మ్యూజికల్ చైర్ ప్రోగ్రాం నిర్వహించారు. మొదటి బహుమతి రేఖ, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి లత లు గెలుచుకున్నారు. చిన్నపిల్లల మ్యూజికల్ చైర్ ప్రోగ్రాంలో మొదటి బహుమతి కార్తీక్, రెండో బహుమతి ఈశ్వర్, మూడో బహుమతి నవ్య లకు అందజేశారు.

# రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాల్సిందే

## సంస్థాన్ నారాయణపురం భూ నిర్వాసితుల డిమాండ్

హయత్ నగర్, మేజర్ న్యూస్ : సంస్థాన్ నారాయణపురం మండలం మీదుగా వెళ్తున్న రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్కింగ్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూపొందించారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రీజినల్ రింగురోడ్డు అలైన్మెంట్ను వెంటనే మార్చాలని భూములు కోల్పోతున్న రైతులు డిమాండ్ చేశారు. హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనీలో శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భూనిర్వాసితుడు, నారాయణపురం మండల పరిషత్ మాజీ వైస్ప్రెసిడెంట్ నడికుడి అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డుకు భూ సేకరణ చేయడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు మార్గం ఉంటుందని చెప్పి, 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాల మీదుగా రోడ్డుకు మార్కింగ్చేయడం సరికాదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న కంపెనీల భూములను కాపాడడానికి చిన్న, సన్నకారు రైతుల జీవితాలను బలిపీఠమెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో నిబంధనలకు విరుద్ధంగా ట్రిపుల్ఆర్ప్రతిపాదించారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా మార్కింగ్చేసి భూములు గుంజుకుంటామంటే సహించేది లేదని, ప్రాణాలు పోయినా భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు.



ట్రిపుల్ఆర్భూసేకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా బాబుల భూములను రక్షిస్తూ.. పేదల భూములలో రోడ్లు వేస్తున్నారని ఆగ్రహం చేశారు. ప్రభుత్వ భూములు అధికంగా ఉన్న ప్రాంతాల మీదుగా, పారదర్శకంగా నిబంధనలు పాటించి రోడ్డు నిర్మించాలని సూచించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వం తమ భూములను ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన సమాధానం చెప్పకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మార్గాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువతకు మేలు చేసేలా జీఎస్టీ రేట్ల తగ్గింపు సంస్కరణలు

### బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్

### కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, పేద, మధ్య తరగతి ప్రజలు, మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చేలా ప్రకటించిన సందర్భంగా బీజేపీ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం ముందు ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలె తెలిపారు. జీఎస్టీ స్లాబులలో 12 శాతం మరియు 28 శాతం పన్నులను రద్దు చేయడం, అనేక నిత్యావసర వస్తువులపై పన్నులు 5 శాతం లేదా జీరోకి తగ్గించడం వంటి నిర్ణయాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు, మహిళలకు, యువతకు నేరుగా లాభం కల్పించడం లక్ష్యంగా ంది. పండుగల సమయంలో ఈ నిర్ణయాలు పేద కుటుంబాల జీవితంలో ఆర్థిక ఊరట కల్పిస్తాయని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, డివిజన్ అధ్యక్షుడు నరేష్, అంబాల రాజేశ్వర్, కుమార స్వామి, డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం



కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం దాతల సహకారంతో వైద్య విద్యార్థి సుగాలి సంతోష్ నాయక్ కి రూ.17,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా వర్క్ చేసే ఎన్. శ్రీనివాస్ రూ.15,000, షికాగ్స్ ఇంజనీరింగ్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కాగినేని శివలింగప్ప రూ.2000లను వైద్య విద్యార్థి సంతోష్ నాయక్ కి మొత్తం 17 వేలు ఆర్థిక సహాయాన్ని దాతల చేతుల మీదుగా చెక్కును అందజేశామని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుగొండ పట్టణానికి చెందిన రవి నాయక్ వృత్తి డ్రైవర్ గా పనిచేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్నాడు. ఈ ఏడాది జరిగిన నీట్ లో సుగాలి సంతోష్ నాయక్ 416 మార్కులు సాధించి నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటును సంపాదించాడు. పెద్ద కుమారుడు డానియల్ ఎంబీబీఎస్ చిత్తూరులో చదువుతున్నాడు. రెండో కుమారుడు సంతోష్ నెల్లూరు మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. తండ్రి ఇద్దరు వైద్య విద్యార్థులకు చదివించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబానికి ఆసరాగా నిలబడి దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. ఈ సందర్భంగా దాతలు శ్రీనివాస్, శివలింగప్పలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు ద్వారా మొదటి కుమారుడు డానియల్ కి మొదటి సంవత్సరం నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నామని, ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ కికూడా ప్రతి సంవత్సరం ట్రస్టు ద్వారా ఈ ఇద్దరి వైద్య విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని దాతల సహకారంతో అందజేస్తున్నామని తెలిపారు.

## గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు గణేశ్ మండపాలను హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ, గ్రీన్ వుడ్ కాలనీ, సత్య నగర్, రంగనాయకుల గుట్ట, ఆర్టీసీ మజ్దూర్ కాలనీ, మారం అపార్ట్మెంట్స్, రాఘవేంద్ర కాలనీ, హైకోర్టు కాలనీ, బృందావన్ కాలనీ, సాయి కాలనీ ఫేజ్-2లో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు కార్పొరేటర్ హాజరయ్యారు. ఆయన వెంట సీనియర్ నాయకులు సంఘీ అశోక్, బొడ్డుపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి పూజలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వల్లభాయ్ పటేల్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కారించి, చిరు జ్ఞాపకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 128 డివిజన్ ప్రెసిడెంట్ పండరి, రామిరెడ్డి, రాము, మనోహర్, ప్రతాపరెడ్డి, మాణిక్య రెడ్డి, యాదగిరి, ఆది, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సమేతంగా గణపతికి ఘనంగా పూజలు నిర్వహించిన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ నల్లకుంట, మేజర్ న్యూస్: న్యూ నల్లకుంట, ప్రశాంత్ నగర్ లో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో శుక్రవారం రాత్రి సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా గణపతికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.